THE ANDHRA PATRIKA (WEEKLY EDITION) MADRAS

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు. ప్యాకింగ్ పోస్టేజి రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1

ఆంధ్రపత్రిక

శ్రీమద్భగవద్గీత
గ్రంథకర్త,
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No. M, 5745 సంపుటం 38. సంచిక 125 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO. ఆదివారం 5-8-1951 వెల 2 అణాలు.

డిక్సన్ నివేదికతో పాకిస్తాన్ విష ప్రచారం శృతిమించింది

ఇండియా పాకిస్థాన్‌ల వివాదం: అమెరికా జోక్యం?

సరిహద్దులనుండి సేనను ఉపసంహరించాలని సలహా ఇచ్చినట్లు బి. బి. సి. ప్రకటన

లండన్, ఆగస్టు 3: ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య వివాదాస్పదమైన తగాదాలలో అమెరికా బహిరంగంగా కాని, రహస్యంగా కాని జోక్యం చేసుకోవడం సంభవమని ఇక్కడి రాజకీయవర్గాలవారు విశ్వసిస్తున్నారు

సరిహద్దులనుండి సైన్యాలు ఉపసంహరించమని అమెరికా ఇండియా, పాకిస్తాన్‌లను అభ్యర్థించినట్లు కరాచీ రేడియో ప్రకటించినది పైవిషయాన్ని బి. బి. సి. విన్న పొయంకాలం జల్లడి చేసింది బి బి సి ఈ విషయాన్ని మూడు పర్యాయాలు ప్రకటించినప్పటికీ లండన్ పత్రికలలో ఏదీ దానిని ప్రచురించక పోవడం చిత్రంగా ఉన్నది అయినా దానిపై ఇక్కడి రాజకీయ వర్గాలలో మాత్రం తర్జన భర్జనలు జరుగుతున్నవి.

నూనె తగాదా పరిష్కరించే ప్రయత్నంలో అమెరికా ఎవరెల్ హారిమన్‌ను పర్షియాకు పంపింది. ఆ విధంగానే ఇండియా, పాకిస్తాన్‌ల విదేశాలలో మధ్యవర్తిత్వం జరపడానికి అమెరికా ప్రయత్నించవచ్చును లేక, ఫార్మోజా సందర్భంలోవలె ఇండో పాకిస్తాన్ సరిహద్దులను తటస్థం చేయడానికి అమెరికా పూనుకొనవచ్చును. ఇట్టి ప్రయత్నానికి పాకిస్తాన్ తోడ్పడ మిస్తుంది. ఈ విషయంలో బ్రిటన్ కాని, సమితి సభ్యదేశాలలో అధిక సంఖ్యాకులైన కాని తోడ్పడక పోవచ్చును అందుకే అమెరికా పైన సూచించిన విధంగా వ్యవహరించవచ్చును.

అమెరికా విదేశాంగ విధానంలో ప్రధానమైన మార్పు వచ్చినట్లు ఇక్కడి ఉన్నత అమెరికన్ రాజకీయవేత్తల అభిప్రాయం. ప్రపంచ యుద్ధం తప్పదనీ, అధ్యక్షభావిలోనే అది సంభవించవచ్చునని అమెరికా ప్రస్తుతం తలుస్తున్నదట. ఈ క్రింద సూచించిన జాలుగు కారణాలు ఆ అభిప్రాయాన్ని బలపరుస్తున్నవి.

(1) కొరియా యుద్ధ విరమణ సంభాషణలు ప్రారంభించడము. (2) స్పెయిన్‌లో అమెరికన్ సైనిక స్థావరాలు నెలకొల్పడానికి జరుగుతున్న ప్రయత్నాలు. (3) ఇరాన్‌లో హారిమన్ మధ్యవర్తిత్వం (4) జర్మనీ పునరాయుధ ధారణకు తేదులు నిర్ణయించడము. ఈ ప్రయత్నాలన్నిటిలో బ్రిటనుతో సంప్రదించడం కాని, బ్రిటన్ సలహా తీసుకోవడం కాని జరుగలేదు. అందువల్ల నే కమ్యూనిస్టేతర దేశాల సమైక్యతకు అమెరికా తయారుచేసిన ప్రణాళికకు భంగకరమైన పరిస్థితులు నెలకొనకుండా చేసేనిమిత్తం ఇండో-పాకిస్తాన్ వివాదం విషమించకుండా చేయడానికి అమెరికా తప్పక ప్రయత్నించవచ్చును.

అమెరికా ఆందోళన?

వాషింగ్టన్, ఆగస్టు 3. ఇండియా, పాకిస్తాన్‌ల సరిహద్దులకు ఇరువైపులా సైన్యాలు సమీకరింపబడడం తనకు ఆందోళనకరంగా ఉన్నట్లు అమెరికా ప్రభుత్వం ఆ ఉభయ దేశాలకు తెలియపరిచినది ఈ సందర్భంలో విదేశాంగ శాఖాధికారులు ఈ రోజున యింకా యిలా ప్రకటించారు.—"సైన్యాలు సరిహద్దులనుండి ఉపసంహరించమని అమెరికా కోరలేదు. అయినా ప్రస్తుత పరిస్థితి విషమించే అవకాశాలు వున్నవని స్పష్టపరిచినది"

ఇండియా, పాకిస్తాన్‌లలోని అమెరికన్ రాయబారులు క్రిందటివారం ఉభయ దేశాల ప్రభుత్వాలతో జరిపిన ఇష్టాగోష్ఠి సంభాషణలలో అమెరికా ప్రభుత్వ వైఖరిని తెలియపరిచారట. ఈ వివాదం పరిష్కరించుకోవడంలో సమాధానపూర్వకమైన వైఖరి వహించమని కూడా వారు సెక్రటరీయట్ అధికారులను అభ్యర్థించారట. అమెరికా ప్రభుత్వం ఎట్టి ప్రతిపాదనలు లేవు లేదని కూడా విదేశాంగ శాఖ ప్రతినిధి మైఖేల్ మెక్ డెర్మాట్ ప్రకటించారు.

పర్షియా రాయబారి సంభాషణలు

న్యూఢిల్లీ, ఆగస్టు 3. ఇండియాలోని పర్షియా రాయబారి మూరీ, ఎస్. ఫండియారీ నేటి అపరాహ్ణం విదేశాంగశాఖ కార్యదర్శి సర్ గిరిజాశంకర్ బాజ్‌పాయ్‌ని కలుసుకున్నారు ఇండియా పాకిస్తాన్ మధ్య కాశ్మీరు సంబంధాలు నెలకొనాలనే పర్షియా ప్రభుత్వం మొదటినుండి కోరుతున్నట్లు ఆయన శ్రీ బాజ్‌పాయ్‌కి తెలియపరిచారట. ఇప్పటి వివాదాలన్నిటినీ శాంతియుతంగా పరిష్కరించాలని ఎస్. ఫండియారీ అభ్యర్థించారని కూడా పర్షియా రాయబార కార్యాలయం ప్రకటించినది.

ఉప్పు కొలమాన పద్ధతికి స్వస్తి

—(o)—

భారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ ఆగస్టు 3 కొంత ప్రకారం ఉప్పు అమ్మకాన్ని విక్రయించాలని ఉప్పు పరిశ్రమ ప్రతినిధుల సంఘం ఇచ్చిన సలహాను భారత ప్రభుత్వంవారు అంగీకరించారు ఉప్పు పరిశ్రమాభివృద్ధికి ఈ సంఘం చేసిన సూచనలలో 119ని ప్రభుత్వంవారు అంగీకరించారు. వీటిలో ఐదు ఒకటి: అత్యంత ముఖ్యమైనది. ప్రభుత్వం అంగీకరించిన యితర ముఖ్య సలహాలు: ఉప్పు సలహా సంఘాన్ని ఏర్పరచాలి ఈ సంఘంలో ప్రభుత్వం వారికి, ఉత్పత్తి దారులకు, వినియోగదారులకు, దిగుమతిదారులకు ప్రాతినిధ్యం వుండాలి; వర్షపాతం అధికంగావున్న ప్రదేశాల్లో భూమిలో బావులు తొలువవున్న ఉప్పునీటిని కమగానే అవకాశాన్ని పరిశీలించాలి; పెద్దపట్టలో ఉన్న నీటిని కృత్రిమంగా ఇగరబెట్టి ఉప్పుచేసే ఎద్దతిని ప్రోత్సహించాలి.

మద్రాసు, ఆగస్టు 3: మద్రాసు గార్డన్ ప్రెస్ పోలీసవర్గానికి, పనివారలకు వచ్చిన తగవును మద్రాసు పారిశ్రామిక తగవుల పరిష్కర్త సుగవర్నుగారు పంపించారు.

భారతప్రభుత్వ శ్వేతపత్రప్రకటన

కరాచీ అధికార అనధికార వర్గాల యుద్ధప్రలాపాల వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 4 కాశ్మీరు వివాదం విషయంలో ఇండియాకు విరుద్ధంగా పాకిస్తాన్ నిరంతరాయంగా సాగిస్తున్న యుద్ధప్రచారాన్ని వివరిస్తు భారతప్రభుత్వ విదేశాంగ శాఖ "ఇండియాపై పాకిస్తాన్ యుద్ధప్రచారం" అనే శీర్షికతో, ఈ రోజున ఒక శ్వేతపత్రం ప్రకటించినది.

"పాకిస్తాన్‌లోని అధికారులు, అనధికారులు, ప్రభుత్వ యాజమాన్యం క్రింద ఉన్న రేడియో, రాజకీయ సంస్థలు, పత్రికలు సాగిస్తున్న యుద్ధ ప్రచారాన్ని ఈ శ్వేతపత్రంలో వివరించడమైనది.

ఉపోద్ఘాతంలో భారత ప్రభుత్వం ఇలా ప్రకటించినది:—"కాశ్మీరు వివాదం విషయంలో పాకిస్తాన్ ఇప్పటికి చాలా రూపాలలో ఇండియాపై యుద్ధప్రచారం సాగిస్తున్నది అధికారుల ప్రకటనలు, అనధికారుల ప్రసంగాలు, వివిధ రాజకీయపక్షాల తీర్మానాలు; పత్రికలు, పాకిస్తాన్ రేడియోద్వారా ఈ ప్రచారం జరుగుతున్నది."

అసలు ఈ ప్రచారం కాశ్మీరుపై దాడితోనే ప్రారంభమైనది క్రిందటి ఏడాది సెప్టెంబరు నెలలో డిక్సన్ నివేదిక ప్రచురణతో ఈ ప్రచారం తీవ్రతరమైంది. కాశ్మీరుపై దాడిచేసి కొండజాతులవారికి పాకిస్తాన్ తోడ్పడడమను, అతరువాత పాకిస్తాన్ సైన్యాలే కాశ్మీరును ఆక్రమించుకోవడం అంతర్జాతీయ న్యాయానికి విరుద్ధమని సర్ ఓవన్ డిక్సన్ అ

(2-వ పేజీ చూడుడు)

తూర్పు పాకిస్తాన్‌కు విరివిగా విదేశీ ఆయుధాలు

ఇటలీ, కెనడా పంపుతున్నట్లు కలకత్తా అధికార్ల ప్రకటన

కలకత్తా, ఆగస్టు 3: ఈ ఏడాది ప్రారంభంనుండి తూర్పు పాకిస్తాన్‌కు యుద్ధపరికరాలు, మందుగుండుసామగ్రి ధారాళంగా సరఫరా జరుగుతున్నట్లు ఇక్కడి అధికారవర్గాలవారు చెబుతున్నారు

పెద్ద మొత్తాలలో యుద్ధపరికరాలు, మోటార్ బండ్లు అందుకోవడానికి తగిన ప్రత్యేకమైన ఏర్పాట్లు తూర్పు పాకిస్తాన్‌లోని చిట్టగాంగ్ రేవులో జరిగినవి. ఈ సరఫరాలన్నీ ఇటలీ, కెనడా దేశాలనుండి సరఫరా జరుగుతున్నట్లు తెలుస్తున్నది.

చిన్న ఆయుధాలను ఇదివరకే అజ్వార్ దళాలకు, ప్రజలలో కొన్ని వర్గాలవారికి అందచేయడమైనది ముస్లిములకు సంబంధించి అంతరగతపోరాటాలు లైసెన్సులపై ఉన్న నిర్బంధాలు కూడా సడలించారు

తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం చాల ప్రదేశాలలో కొన్ని భద్రతా చర్యలు జరిపింది. ప్రధానవాణిజ్య, రవాణారి కేంద్రాలలో విమానదాడి రక్షణ ఏర్పాట్లు కూడా జరిగినది. ప్రజారక్షణ సర్వీస్‌లో కొత్తవారిని చేర్చుటయే కార్యక్రమాలాలు, నిర్వహించడానికి విమానసైన్యానికి చెందిన ఒక అధికారిని నియమించారు భారియా, హటజారీ, కరుబియా విమానాశ్రయాల పునర్నిర్మాణం పూర్తి అయినది. పశ్చిమయారపుకు చెందిన చాలమంది పైలట్లనిపలను పాకిస్తాన్ విమానబలంలో చేర్చుకోవడ మైనది ఇండియా సరిహద్దుకు సమీపంగా ఉన్న కెన్యూరువంటి నగరాలజిల్లా సైన్యాలను సమీకరించడం కూడా జరిగినది

'డాన్' పత్రికలో వార్త పై ఖండన

కరాచీ, ఆగస్టు 3. ఇండియా పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం సంభవిస్తే ఈ ఉభయ దేశాలలో ఉన్న బ్రిటిష్ సైన్యాధికారులూ ఉపసంహరించడం జరుగుతుందని బ్రిటిషు ప్రభుత్వం హెచ్చరించినట్లు 'డాన్' పత్రిక ప్రచురించిన వార్తను పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు ఖండించారు బ్రిటిషు ప్రభుత్వంనుండి అట్టి సందేశమేమీ కరాచీ చేరలేదని ఆయన చెప్పారు.

కలీ కుజ్జమాన్ బెరిరింపు

కరాచీ, ఆగస్టు 3: కాశ్మీర్‌ను బలాత్కారంగా కాజేయ్యడానికి

(2-వ పేజీ చూడుడు)

'ఆత్మపరిశోధన అవసరం'

కిద్వాయ్ ఆరోపణలకు కాంగ్రెసు అధ్యక్షుని జవాబు

అలహాబాదు, ఆగస్టు 3: ప్రస్తుతం బజారుల్లో కలామణిలో పుష్కల ధరలకు అపహాలు ప్రభుత్వానికి అమ్మేస్తే కంటే పసువులకు వేయడం మంచిది. కాను కరంపూర్ ప్రజాసమాజం వారితో అన్నట్లు కిద్వాయ్ పాకిస్తున్న ప్రచారాన్ని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఖండించారు.

బజారు ధరలకు ప్రభుత్వం ధరలకు ఎంతో తేడా కన్పిస్తున్నది. ప్రభుత్వం మణానకు ఒకటికి 13 రూపాయలైతే, బజారుధర 17 రూపాయలుగా వుంది. ఈ పరిస్థితులలో సమాజంవారు పప్పు సలహా అడిగగా, 12 రూపాయల చొప్పున ప్రభుత్వానికి అమ్మవలసిందిగా వారికి నేను సలహాఇచ్చాను. ఆ తర్వాత పైసమాజం మేనేజరు నా దగ్గరకువచ్చి, పైఅతరాలను సమాజం శాఖలకు పసువులకు పెట్టి, పాలను ఢిల్లీలో అమ్మడానికి నిశ్చయించినట్లు తెల్పారు. అదీకాక, వీరు ఇప్పుడు అమ్మినా, తిరిగి పసువులకు గాను మణానకు 17 రూపాయలు ఇచ్చి బజారులో ఎట్లాగూ కొనవలసి వుంటుంది. ఇంతకూ అసలు విషయం ఏమిటంటే, నేను అప్పట ఇచ్చిన సలహా కిద్వాయ్ చెపుతున్నట్టిది కాదు. అని ఆయన అన్నారు

జరిగిన 80 యేండ్ల అనుభవంలో తనకు కిద్వాయ్ సంగతి పూర్తిగా తెలిసివచ్చిందని, ఆయన అసలు విషయాలను తారుమారుచేసి చెబుతూ వుండటం ఒక రూఢిగా అని కాంగ్రెసు అధ్యక్షులు అన్నారు.

కాంగ్రెసులో పైతిక పతనాన్ని గూర్చి కిద్వాయ్ అన్న మాటలకు ప్రత్యుత్తరం ఇస్తూ, ఇతరులను గూర్చి ధర్మోపన్యాసాలకు దిగేముందు, అంతా ఎవరికి వారు ఆత్మపరిశోధన చేసుకొని మరీ మాటలాడితే బాగుంటుందని టాండన్ సూచించారు.

జోర్డానును సిరియా కలుపు కోవాలని ఆందోళన

డెమాస్కస్, ఆగస్టు 3: జోర్డానును సిరియా కలుపుకోవాలని కోరుతూ నెయ్యిమంది పాలస్తీనా కాందిశీకులు ఈనెల యిక్కడ వృతీయవర్షాయం ప్రదర్శనలు జరిపారు. అతిప్పోలోగూడా రేపాళ ప్రచ్ఛాండమైన ప్రదర్శనం జరుగుతుందని తెలుస్తున్నది.

యుగోస్లావియా సరిహద్దులపై పొరుగు కమ్యూనిస్ట్ రాజ్యాల అతిక్రమణ

బెల్‌గ్రేడ్, ఆగస్టు 3 రుమేనియా సరిహద్దు రక్షణ దళాలు యుగోస్లావియా సరిహద్దులను మే 7 నుండి జూలై 5 వరకు 53 సార్లు అతిక్రమించినట్లు యుగోస్లావియా ప్రకటించింది.

ఈ అతిక్రమణ వ్యవహారాలను గూర్చి రుమేనియాకు ఒక అధికారపత్రం కూడా అందజేసింది

రుమేనియా కాపరులు గట్లా యుగోస్లావియా సరిహద్దుల అతిక్రమించడమే గాక, యుగోస్లావియా సైనికులమీద కాల్పులు సాగించినట్లు, యుగోస్లావియా వైమానిక సరిహద్దులను అనేక సార్లు అతిక్రమించినట్లు కూడా బెల్లడి చేసింది

గత సంవత్సరంలో సరిగ్గా ఇదే కాలంలో జరిగిన సరిహద్దు సంఘటనలతో పోల్చిచూస్తే, ఈసారి జరిగిన సంఘటనలు సుమారు 90 శాతంలు ఎక్కువైనవి.

ఒక్క రుమేనియాయేగాక, బల్గేరియా, హంగరీ, గూడా ఇట్టి కార్యకలాపాలకు నిరంతరం పూనుకుంటున్న అరోపణచేస్తూ యుగోస్లావియా ఆ దేశాలకు గూడా అధికారపత్రాలు తెలియజేసింది బల్గేరియా 8 సార్లు యుగోస్లావియా సరిహద్దులను ఇదే సమయంలో అతిక్రమించింది హంగరియన్ సైన్యాలు 17 సార్లు యుగోస్లావియా సైనికులమీద కాల్పులు సాగించారు 200 సార్లు యుగోస్లావియా సరిహద్దులను అతిక్రమించారు.

ఇవ్వాళ ఉదయం రుమేనియా సరిహద్దులకుఱ అనవసరంగా ఒక యుగోస్లావియా సైనికుణ్ణి పంపారు. వీరు యుగోస్లావియా సరిహద్దులను దాటివచ్చి ఈపని చేశారు.

యుగోస్లావియాకు అమెరికా సహాయం

వాషింగ్టన్, ఆగస్టు 3: యుగోస్లావియాకు సైనికంగా అవసరమైన సరుకులను పంపగలమని అమెరికా వాగ్దానం ఇచ్చినట్లు అమెరికాలో యుగోస్లావియా రాయబారి లాడమిర్ పొపొవిక్ నేడు బెల్లడి చేశారు

ఆయన నేడు అమెరికా స్టేట్ కార్యదర్శి అచిసన్‌ను కలుసుకున్నారు.

ఆంధ్ర, సీడెడ్, నైజాం: పూర్ణా రిలీజ్. ★ మైసూరు: అమృత్ రిలీజ్.

నూనె సమస్యపై స్టోక్స్ అధ్వర్యాన బ్రిటిష్ ప్రతినిధుల చర్చ

ఉత్పత్తి నిలచిపోతే మార్కెట్ పడిపోతుందని ప్రధాని మొసాదిక్‌కు హారిమన్ హెచ్చరిక

టెహరాన్, ఆగస్టు 4: బ్రిటిష్ లార్డ్ ప్రివీసీల్ రిచర్డ్ స్టోక్స్ అధ్వర్యాన పర్షియాకు బయలుదేరిన బ్రిటిష్ రాయబారవర్గం నేటి రాత్రి ఇక్కడికి రాగలరనీ, పర్షియన్లతో తొలి సంప్రదింపులను రేపు ప్రారంభించగలరనీ తెలుస్తున్నది

మూడు నెలలనుంచీ నడుస్తున్న నూనె వివాదంమీద రాజీమార్గాన్ని అన్వేషించే నిమిత్తం స్టోక్స్ మరి పలువురు ప్రతినిధులతో నిన్న ఇక్కడికి బయలుదేరారు బయలుదేరేముందు లండన్ విమానాశ్రయందగ్గర విలేఖరులతో ముచ్చటిస్తూ తన ప్రయాణంవల్ల ప్రతివారికీ వారు కోరినది లభిస్తుందని చెప్పటానికి వీలు లేదు' అని అన్నారు ఆదివారంనాడు టెహరాన్‌లో అందరితో పరిచయం చేసుకుని, సోమవారం నాడు అబాదాన్‌కువెళ్లి పరిస్థితులను పరిశీలించ గలననికూడా ఆయన తెలియజేశారు.

ఈ రాయబార వర్గంతో పాటుగా ఆంగ్లో ఇరానియన్ కంపెనీ ప్రతినిధులు అయిదుగురు కూడా మరొక విమానంలో టెహరాన్‌కు బయలుదేరారు స్టోక్స్ రాయబారివర్గం వెళ్లినదే బయలుదేరి వలసిందిగా బ్రిటిష్ ప్రభుత్వం కొన్ని అంశాలు మీద టెహరాన్ నుంచి వివరణ తెలుసుకొన కోరినందువల్ల రెండురోజులు ఆలస్యమయింది

సంప్రదింపులు హారిమన్ ద్వారా అందిన ప్రతిపాదన ననుసరించి జరుపుతామనీ, అయితే నూనెకాని ప్రాంతాల్లో క్లిష్ట పరిస్థితి నుండుగా చక్కబడాలనీ బ్రిటన్ పర్షియాకు తెలియజేసినట్లు తెలుస్తున్నది

ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రత్యేక ప్రతినిధి హారిమన్ నిన్న పర్షియా ప్రధాని మొసాదిక్‌కు కలుసుకుని కొత్త సంప్రదింపులపై చర్చించారు మళ్లీ సంప్రదింపులను ప్రారంభించజేయటమే తన సంకల్పమని ఆయన బెల్లడించారు పర్షియా నూనెఉత్పత్తి ఎక్కడకక్కడ నిలిచిపోతే మార్కెట్టు పోతుందని హెచ్చరించారు

హైఫా (ఇజ్రేల్)లోఉన్న నూనె శుద్ధి కేంద్రాలు 50 మంది కొత్త సిబ్బందిని తీసుకుంటున్నవి.

గంటల పంచాంగం

ఖర సం॥ శ్రావణ శు॥ ద్వితీయ
1951 సం॥ ఆగస్టు 5 ఆదివారం
అ॥ ద్వితీయ ఉ 7-4 మఘ ప 8-21
వర్జ్యం సా 4-51 ల 6-38 వ
శు॥ తృతీయ ఆగస్టు 6 సోమవారం
పో॥ తృతీయ వ 7-58 పూర్వ వ 9-53
వర్జ్యం సా 5-38 ల 7-4 వ

ఆంధ్రపత్రిక

ఒకరోజుకు దినపత్రికగా ప్రకటన,
యథేచ్ఛగా తన సమస్యలను గని ఆ
కొరంతకు సమర్పించుటకు వరాయణము
కళకుమరర్మపత్రికమం కెంద్ (మహాభారతము)

ఖర సం॥ శ్రావణ శు॥ ద్వితీయ
ఆదివారం

పాకిస్తాన్ ప్రధానమంత్రి శాంతిపథక ఆంతర్యం

భారత-పాకిస్తాన్ ప్రధాన మంత్రుల మధ్య క్రిందటి వారమే సు రోజులుగా నిడుస్తున్న ఉత్తర ప్రత్యుత్తరాలవల్ల పరిస్థితిలో ఈ క్షణాన్న త్ర ము మార్పు రాలేదు లియాఖత్ అలీఖాన్ భారత దేశంతో సమాధానానికి వచ్చేందుకుగాక, నేటి అసాధారణపరిస్థితికి భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలే కారణం అని ప్రపంచాన్ని నమ్మించేందుకే ఈ ఉత్తర ప్రత్యుత్తరాలను జరుపుతూ ఉన్నారు విషయం తెలియని అజ్ఞాన ప్రపంచం లియాఖత్ అలీఖాన్ ప్రచారాన్ని నమ్ముతూ ఉందికూడా.

పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఈవిధంగా కరాచీలో కూర్చొని ప్రచారం సాగిస్తుంటే, ఆస్ట్రేలియాలోని పాకిస్తాన్ హైకమిషనరు భారత దురాక్రమణను ఎదుర్కోవడంలో పరాయణ వలసిందని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ప్రభుత్వాలను అర్థించాడు. పని గట్టుకు ఆస్ట్రేలియానుంచి న్యూజిలాండ్‌వెళ్ళి కామన్వెల్త్ రాజ్యాలు అడ్డుపడకపోతే పాకిస్తాన్ పనిగట్టుకుంటే అని మొఱ పెట్టుకున్నారు.

ఈ లోపున తూర్పు పాకిస్తానకు ఇటలీ, కెనడాలనుంచి ధాన్యం యుద్ధనిర్వహణ సామగ్రి వచ్చాయి అవుతున్నది పశ్చిమ పాకిస్తాన్‌లో 'పొరబడుగు' సన్నాహాలు ఎక్కువగా సాగుతుంటే, తూర్పు పాకిస్తాన్‌లోనూ, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రంలోనూ యుద్ధారంభానికి ఏర్పాట్లు శురుగ్గా సాగుతున్నవి. నిజంగా భారతదేశం కనక దండెత్తివస్తుందని నమ్మి పాకిస్తాన్ ఇంత హడావిడి చేస్తున్నదా అనే అనుమానం నిష్పాక్షికదృష్టితో విషయాలను పరిశీలించిన వారందరికీ కలుగుతుంది. పాకిస్తాన్‌ను ఆక్రమించాలనే ఉద్దేశ్యమే భారత ప్రభుత్వానికి ఉండిఉంటే, కాశ్మీర్‌పై పాకిస్తాన్ జరిపిన దురాక్రమణను సాకుగా తీసుకొని, అప్పుడే ఈ వ్యవహారాన్ని పరిష్కరించి ఉండేది! పాకిస్తాన్ యుద్ధచర్యలను విరమించకపోతే, భారత విమానాలు పాక్ సైనిక స్థావరాలపై కూడా బాడి చేయవలసి ఉంటుందని ప్రధాన మంత్రి హెచ్చరించిఉండలేదా? యుద్ధరంగాన్ని విస్తృతం చేయడమే భారత ప్రభుత్వాభిమతం అయి వుంటే, ఈ హెచ్చరికను పండిట్ నెహ్రూ ఎప్పుడో అమలుపరచి ఉండేవారు

పాకిస్తాన్ ప్రభుత్వం భారత దేశ దురాక్రమణను ఎదుర్కోవడానికి అంటూ తీసుకుంటున్న చర్యలకు వేరే కారణం ఉండి తీరాలి జనవాక్య నిర్ధారణ ఫలితంగానీ, గ్రామం రాజీనామాదనల ఫలితంగానీ కాశ్మీరులో ప్రస్తుతం ఉన్న స్థితే స్థిరపడిపోతే పాకిస్తాన్‌లో విప్లవం తప్పదు రావల్పిండి కుట్రను గురించి లియాఖత్ అలీఖాన్ వెల్లడించిన విషయాలను గుర్తించుకొని అనంతర సంఘటనలను అర్థం చేసుకోడానికి ప్రయత్నిస్తే, లియాఖత్ అలీఖాన్ లేవదీసిన ఈ దుమారం అంతా కేవలం ఆత్మరక్షణకే అని స్పష్టమౌతుంది లియాఖత్ అలీఖాన్ వర్గం పాకిస్తాన్‌ను కేవలం గుత్తకు తీసుకున్నట్లు వ్యవహరిస్తున్నది అటు సింధురాష్ట్రం వారికి గానీ, ఇటు తూర్పు బెంగాల్ వారికిగానీ పాకిస్తాన్ ప్రభుత్వంలో పలుకుబడి ఏమీ లేదు ఇంతవరకూ పాకిస్తాన్ రాజ్యాంగ చట్టం ఏర్పడ్డేదు కేంద్రశాసన సభకు ఎన్నికలంటూ ఎప్పుడు జరుగుతయో ఎవ్వరికీ తెలీదు లియాఖత్ అలీఖాన్ ఉన్నంత వరకూ ఇంకోవర్గం అధికారంలోకి వచ్చే అవకాశం లేదు అయినా లియాఖత్‌అలీ ప్రభుత్వాన్ని తొలగించడానికి ప్రయత్నాలు జరుగుతూ ఉన్నవి పాకిస్తాన్ పాలకవర్గంమీద ప్రజా సామాన్యంలో అసంతృప్తి క్రమంగా ఎక్కువ అవుతూ ఉంది.

ఇవన్నీ చేరి ఒక ప్రమాదంగా రూపొందడాన్ని నివారించడానికే పాకిస్తాన్ అధికారులు ఈ యుద్ధ ప్రచారాన్ని ప్రారంభించారు వారికి వాస్తవంగా యుద్ధభయం ఉండిఉంటే ప్రచారాన్ని నిద్ర పోనిస్తారా? యథార్థస్థితి ఇలా ఉంటే భారత ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటేమాత్రం, ఆఖరికి లియాఖత్ అలీఖాన్ ప్రతిపాదించిన పంచసూత్ర ప్రణాళికను ఆమోదిస్తే మాత్రం పాకిస్తాన్ సమస్యలు పరిష్కారం అవుతయ్యా? శాంతి ఏర్పడుతుందా? కాబట్టే భారతప్రభుత్వం అంగీకరించని ప్రతిపాదనలు ఏమిటో ఏరి, లియాఖత్ అలీఖాన్ శాంతి పథకంగా ప్రతిపాదించారు

పాకిస్తాన్ ప్రధాన మంత్రి తన లేఖల్లో ఆరోపణలు చేస్తూ ఉంటం, భారత ప్రధానమంత్రి వాటిని ఖండిస్తూ ఉంటం, చివరికి పండిట్ నెహ్రూవాదమే సరియైనది కావడం, పాకిస్తాన్ పుట్టినప్పట్నుంచీ జరుగుతూ ఉన్నదే ఇప్పుడుకూడా ఇందుకు భిన్నంగా జరగదు.

జపాన్ శాంతి సంధి

త్వరలో ఇండియా, ఇండోనీషియా బర్మా సమావేశం?

న్యూఢిల్లీ, ఆగస్టు 3. జపాను సంధి ఒడంబడిక విషయమై పరస్పరం సంప్రతింపులు జరుపుకోవేందుకు ఇండియా ఇండోనీషియా బర్మా ప్రభుత్వాల ప్రతినిధులు త్వరలో రంగూన్‌లో సమావేశం కావాలోతున్నారని జపర్లా రేడియో ఇటీవల ప్రకటించింది. ఈ వార్తనుగురించి న్యూఢిల్లీలోని అధికారులను ప్రశ్నించగా, తమకు తెలిసి నంతవరకు అట్టి సమావేశం ఏదీ జరగలేదనీ తెలిపారు

ఈజిప్టుకు జోర్డాన్ అధిక్షేపణ

కైరో, ఆగస్టు 3: కెరుసలేంకు మాజీ మఫ్టీఅయిన హాజ్ అమీన్ ఎల్ హుస్సేనీ చేస్తున్న చర్యల మూలంగా తమ ఉభయదేశాల సంబంధాలు విషమానవడగలవనీ, ఆయనను తగిన విధంగా అదుపులో వుంచవలసిందని జోర్డాను, జోర్డాన్ ఈజిప్టు ప్రభుత్వానికి ఒక అధిక్షేపణ సందేశం పంపింది

హుస్సేనీ దగ్గర యీ అధిక్షేపణ సందేశం సంగతి యెత్తగా, ఒక విదేశంలో నివసిస్తున్న అరబ్ పౌరుణ్ణి అందులో స్వదేశాన్ని సామ్రాజ్యవాదంనుంచి, కమ్యూనిజంనుంచి విడదీయడానికి కృషి చేస్తున్న తనలాటి వాణ్ణి విమర్శించడం తగదనీ అయన అన్నాడు.

న్యాయశాఖ కార్యదర్శి రఘురామయ్యగారి రాజీనామా

కాంగ్రెస్‌ఫక్షాన్ చేర్చి ప్రజాసేవ చేయాలనే సంకల్పం

మద్రాసు, ఆగస్టు 4: మద్రాసు ప్రభుత్వ న్యాయశాఖ సంయుక్త కార్యదర్శి కొత్తా రఘురామయ్యగారు నేటి మధ్యాహ్నం మద్రాసుప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ. రామునిమేనన్‌గారిని దర్శించి జాయింటు సెక్రటరీఉద్యోగానికి తమ రాజీనామా లేఖను అందజేశారు రఘురామయ్యగారు నిన్న మధ్యాహ్నం న్యాయశాఖా మంత్రి మాధవమేనన్‌గారిని దర్శించి వీడ్కోలు తీసుకున్నారు. రఘురామయ్యగారు ప్రస్తుతం సెలవుపై ఉన్నారు వారి రాజీనామా ఆగస్టు 15 వ తేదీనుంచి అమలులోకి వస్తుంది సెక్రటేరియట్ ఆంధ్రసంఘ అధ్యక్షులతప గూడా వారు రాజీనామా నిచ్చారు

రఘురామయ్యగారు ఆంధ్రపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ దేశంలో ఇప్పుడు ఏర్పడిన విపరీత పరిస్థితులలో కాంగ్రెసులో చేరి, ప్రజాసేవ చేయడానికి తాను సంకల్పించానని, ప్రభుత్వోద్యోగములో ఉండేకన్న కాంగ్రెసులో ప్రవేశించి ప్రజకు అధికమైన సేవచేసే ఉద్దేశ్యంతో ప్రభుత్వోద్యోగానికి రాజీనామా నిచ్చానని చెప్పారు

రఘురామయ్యగారు గుంటూరు జిల్లా పంగిడి జాగర్లమూడి గ్రామంలో 1912 లో సంపన్న రైతు కుటుంబంలో జన్మించారు గుంటూరు క్రైస్తవ కళాశాలయందు పట్టభద్రుడై, లక్నో విశ్వవిద్యాలయంలో ఎం. ఎ. ఎల్. ఎల్. బి. డిగ్రీలు స్వీకరించారు 1938 లో ఇంగ్లండు వెళ్ళి 1937 లో బారిస్టరుగా భారతదేశానికి తిరిగి వచ్చారు అప్పటినుంచి జార్జిపేట్టు మద్రాసు హైకోర్టులో ప్రాక్టీసు చేశారు ఆ సమయంలోనే మద్రాసు కాస్మోపాలిటన్ కార్మిక సంఘ కార్యదర్శిగాను, ఆంధ్రరాష్ట్ర హరిజన సేవా సంఘ కార్యదర్శిగను వ్యవహరించారు. 1941 లో జిల్లా మునసబుగా ప్రభుత్వోద్యోగంలో చేరి 1945 లో ప్రభుత్వ న్యాయశాఖ సహాయ కార్యదర్శిగా చేశారు 1946 లో ఆక్సైంటు డైరక్టర్ ఆఫ్ ఎంప్లాయిమెంటు (రిసెటిల్ మెంటు శాఖ)గాను, ప్రాంతీయ ప్రచార శాఖోద్యోగిగను పని చేశారు. తర్వాత న్యూఢిల్లీలో భారత ప్రభుత్వఆక్సైంటుసొలిసిటర్ జనరల్ గాఉన్నారు 1947లో తిరిగిమద్రాసు ప్రభుత్వ న్యాయశాఖ డెప్టీ సెక్రెటరీగా వచ్చి 48 లో జాయింటు సెక్రటరీ అయి 1949 లో న్యాయశాఖ కార్యదర్శిగా గూడా పనిచేశారు 1950 లో సెక్రటేరియట్ ఆంధ్ర సంఘ అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు

మదరాసురాష్ట్రానికి ఆగస్టు నెల బియ్యం కోటా

మద్రాసు ఆగస్టు 4: కేంద్రప్రభుత్వంవారు మదరాసు రాష్ట్రానికి ఆగస్టు నెలకు 80000 టన్నుల బియ్యం కోటా నొసగునట్లు తెలియపరచారు జాతీయ కోటాక్రింద జాగ్రాసం చేయబడ్డ 6800 టన్నుల బియ్యంలో యిదివరకు 268 టన్నులు అందినది ఇపుడు 5600 టన్నుల బియ్యములో ఒకస్టీమరు 200 టన్నులతో మరోస్టీమరు కొచ్చిరేవు చేరినయి.

మద్రాసు శాసనసభల సమావేశం

మద్రాసు ఆగస్టు 4: మదరాసు గవర్నమెంటువారు మదరాసు అసెంబ్లీని, శాసనసభను ఆగస్టు 30 వ తేదిని ఉదయం 11 గంటలకు కోటలో సమావేశ పరుస్తున్నట్లు ప్రత్యేక గెజెటు ప్రకటన తెలుపుతుంది.

ధాన్యసేకరణ తగ్గుదల

ఆగస్టు 3 వ తేదీతో అంతమైన వారంలో రాష్ట్రంలో ధాన్యసేకరణ అంతకు క్రితంవారంలోని మొత్తం 6075 టన్నులనుండి 3888 టన్నులకు తగ్గింది.

రాష్ట్రం మొత్తంపైన నిలవకూడా 170781 టన్నుల నుండి 152904 టన్నులకు తగ్గెను నగరంలో ఆగస్టు 2 వ తేదిని 10331 టన్నుల బియ్యం 30 రోజులకు సరిపోగల పరుసు నిలవయుండెను.

మద్రాసులో వర్షం

మద్రాసు ఆగస్టు 4: నిన్న రెడ్ హిల్స్ ప్రాంతంలో 35 సెంట్ల వాన పరిసరాలపట్టణంలో ఒకరోజు వాడకానికి సరిపోయే నీరు రిజర్వాయరులో చేరింది. గత గురువారం నుండి రిజర్వాయర్‌లో నీటిమట్టం 82 21 అడుగులుగానే వుంది.

నీటి మట్టం

మదరాసు, ఆగస్టు 3: మదరాసు రాష్ట్రంలో ముఖ్యనదులు, చెరువుల నీటిమట్టం యీవిధంగా ఉంది

పెరియార్ 1 వ తేదిన 41 9 అడుగులు పాపనాశం అడోజున 119.7 అడుగులు మెట్టూర్ 2 వ తేదీన 86 8 అడుగులు కృష్ణ 10 అడుగులు గోదావరి 6.9 అడుగులు

దిగాలో ర్డాన్ ప్రభుత్వం కోరడం చాలా విస్మయజనకంగా వున్నదనీ, అబ్దుల్లా జ్యేష్ఠ కుమారుడైన అమీర్ తలాల్‌ను గద్దించి ప్రజాపరంగా పరిపాలన సాగించడం ఒక్కటే ఈ జోర్డాన్ సమస్యకు పరిష్కార మార్గం అని అయన అన్నాడు.



నిన్నటు జూలైలోకన్నా ఈ జూలైలో గుడ్డల ఉత్పత్తి బాగా హెచ్చింది. గుడ్డల కొటకం తీరిందిగాని, వాటి ధరలకు కొనుగోలుదారు గుండెలు గుభేలుమంటున్నాయి. —(శేషవల్ హెరాల్డ్)

రాష్ట్రాలకు బట్టల కోటాల పెదుగుదల

మెహతాబ్‌గారి ప్రకటన

కటక్, ఆగస్టు 3 "పాకిస్తాన్ ప్రారంభించిన యుద్ధో న్మాదం మూలంగా భారతదేశంలో మరికొన్ని సమస్యలు తలెత్తక మానవు ఈ యుద్ధ ప్రలాపాల మూలంగా అన్నిటికంటే ముందుగా తూర్పు పాకిస్తాన్ నుండి హిందూ కాందిశీకులు రాక ఆరంభించవచ్చు" అని కేంద్ర పరిశ్రమలశాఖ మంత్రి హరేకృష్ణ మెహతాబుగారు నేడు భువనేశ్వరంలో ప్రదేశ కాంగ్రెసు కమిటీ సమావేశంలో అన్నారు

"కాశ్మీరు ప్రభుత్వంవారి కోరికమేరకు భారత ప్రభుత్వం తన సేవలను కాశ్మీరులో నిలిపి ఉంచిందనే సత్యాన్ని ఎవరూ తిరస్కరించటం లేదు పాకిస్తాన్ ప్రభుత్వం పరిస్థితులబట్టకు తన సైన్యాన్ని మొహరిస్తున్న కారణంగానే భారత ప్రభుత్వము కూడా తన సేవలను పరిహరించుకొని కడిపింపవలసి వచ్చింది" అని విశదపరచిన మీదట "పాకిస్తాన్ భారతదేశాల మధ్య సుహృద్భావ నెలకొల్పటం ఉభయ కార్యం. ఇటీవలకే సంపాదించుకొన్న దేశ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించటంలో దేశంలోని అన్ని పార్టీలవారూ పూర్తిగా సహకరించవలసింది"గా కోరారు.

కశ్మీరు పరిపాలన సమస్య చాలా వరకు తగ్గిందనీ, రాష్ట్రాలకు లోగడ యిచ్చిన కోటాకు మించి యింకా కొత్త హెచ్చు మొత్తాలు దేశ్యకు పంచుకుపోతున్నాయనీ, నూలు పరిశ్రమలు కూడా మరి కొద్ది మాసాలలో తిప్పక అభివృద్ధి కాగలవనీ మహతాబ్ గారు తెలిపారు. నూలు నాణ్యతకు మండి దిగుమతి చేసుకోవచ్చునని సూచన తమ కెంతమాత్రంనచ్చదనీ, ఏవిధంగా నైనా సరే నూలకోసం మనదేశానికి అవసరమైన నూలు మొత్తాలను మనదేశపు మిల్లులలోనే తయారు చేసుకు తీరాలని చెప్పారు.

నేపాలులో విప్లవ దళోపద్రవం

ఖాట్మండు, ఆగస్టు 3 నేపాలులోని తూర్పు ప్రాంతంలోని జాపా, పశ్చిమ జిల్లాలను ఇలాం జిల్లాలను తిరుగు బాటుదారులు విజృంభించి ఆ రెండు జిల్లాలను ఆక్రమించారు ఇలాంలోని నేపాలు సేనల అధిపతియొక్క నాయకత్వంక్రింద యీ పని జరిగింది ఈ వార్తను నేపాలు ప్రభుత్వం ధృవపరచడంలేదు-ఖండించడం లేదు పూర్తి వివరాలు ఇంకా తెలియడంలేదు. ఇలాంలోని నేపాలు సేనలకు కర్నలు పాంజంగ అధిపతిగా నియమింపబడెను ఆతనే ఇలాంలో ప్రభుత్వంపై తిరుగుబాటు చేయించెను. జాపా గవర్నరుకు ఇలాం గవర్నరూ తప్పించుకొని పోయినవారో లేదో తెలియలేదు

ఇండియా పార్లమెంటు సభ్యుడైన ఏ. వి. కురూంగారు నేపాలుకు వెళ్ళి నేపాలు ప్రధానితో నిన్న మాట్లాడిరి. ఇలాం, జాపా జిల్లాలు విప్లవకారుల వశమైనవని నేపాలు ప్రధాని ఆయనతో చెప్పెను. నేపాలు ప్రభుత్వం అక్కడికి తమ సేవలను పంపినదో లేదో తెలియదు.

నేపాలు ప్రభుత్వపు కీలకపు నేతాధిపతులకు రాజభవనంలో ఉన్నటువంటి ప్రత్యేక రాజమందిర భాగములు నిన్న నేపాలు ప్రభుత్వపు సివిలు అపీల్ పర్లపే పోడా చేయబడెను మితిమించిన ఆహార ధాన్యమును నిల్వచేసి నారేమోయను అనుమానంచేత యీ పోడాలు చేయబడెను. ఎంత అధికధాన్యాన్ని పట్టుకొన్నారో చెప్పడంలేదు ఈ పోడాల సందర్భంలో కొన్ని ముఖ్యమైన కాగితాలుకూడా దొరికినవి. జూలై 31 తేదిని యిట్లాగే ఒకసారి పోడా చేయడం జరిగింది. నేపాలు సైన్యంలోని సెక్టీసెంటు జనరలు ఏకరాజ్ గారు, మేజరు జనరలు యువరాజ్ గారు సైన్యంలోని తమ పదవులకు రాజీనామా యిచ్చారు విదేశాలకు పోవలెనని అన్నిస్తున్నారట.

భారతసేనల ఉపసంహరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 3. జాతీయ పి. సింగ్‌ను ఆతని మంత్రులను పట్టివేయడానికి నేపాలు ప్రభుత్వ ప్రార్థనపై నేపాలీ సైన్యాలకు తోడ్పడుతూ వుండిన భారత సైనికులను ఉపసంహరించుకొన్నారని అధికార వర్గాలవారు నేడు యిక్కడచెప్పారు

'కేసాంగ్ తాటస్థ్యాన్ని కమ్యూనిస్టులు భగ్నపరిచారు

అడ్మిరల్ జాయ్ ప్రకటన: చర్చలలో ప్రతిష్టంభన

టోకియో, ఆగస్టు 4: కేసాంగ్ తాటస్థ్యాన్ని కమ్యూనిస్టులు భగ్నం చేసినందుకు నేడు సమితి ప్రధాన ప్రతినిధి వైస్ అడ్మిరల్ జాయ్ అసమ్మతిని ప్రకటించారు.

కేసాంగ్‌లో సమితి ప్రతినిధివర్గం బసచేస్తూవున్న ఇంటికి కొన్ని వందల గజాల దూరంలో పాయుధులైన కమ్యూనిస్టు సైనికులు మసలుతూవుండడాన్ని అయనబయటపెట్టారు అయితే సమాలోచనలు నేడు త్వరగా ముగియటానికి, ఈ ఉదంతానికి ఏమీ సంబంధంలేదని స్పష్టం చేయబడింది.

నేడు ఈ సమాలోచనలు కొరియా కాలం 10 గంటలకు ప్రారంభం అయినాయి. 12 గంటలకు ప్రతినిధులు భోజనాలకు లేచారు తిరిగి మధ్యాహ్నం రెండు గంటలకు సమావేశం ప్రారంభమైంది కాని 10 నిమిషాలలో అంతమైపోయింది. తిరిగి రేపు ఈ సమావేశం జరుగుతుంది.

చర్చల వివరాలు

టోకియో, ఆగస్టు 4: కేసాంగ్ సంభాషణలు నేడు మధ్యాహ్నం 3 గంటలకు కాకా జరిగినవి. రేపు మళ్ళీ జరుగుతవి. పరిశీలకులు నేటి ఈసమాలోచనలు తిరిగి పరిశీలనలోకి తీసుకోడానికి సిద్ధపడినట్లు తెలుస్తున్నది. ఆంధ్ర ప్రజాపార్టీ యాయజ్ఞారత పక్షంలో తీసుకొనే పక్షపాతగూడ ఈ పథకంలో చర్చకు వచ్చిందని తెలుస్తున్నది. ఆంధ్ర ప్రజాపార్టీ వాయపడక్ష శ్రీ ప్రకాశంగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రప్రజాపార్టీ యాయజ్ఞారత పంక్షలో లీనమైపోవాలని ఇలా లీనంకాకపోయిన యెడల అది నాసురూపాలు లేకుండా పోతుందని చెప్పారు

ఇరుపక్షాల అధికార ప్రకటనలలో సమసమాలోచనలు ముందుకు పోకుండా ఆగిపోవడానికి యుద్ధ విరమణ పరిహరిస్తు నిర్ణయించడాన్ని గూర్చి అంశే ఆడ్డువస్తున్నట్లు వివరింపబడింది అయితే ఇందు మూలంగా ఇది విఫలం కావడానికి వీలు లేనంత దీర్ఘంగా ఈ సమాలోచనలు సాగిపోయినా యన్ని భావముద్ర ఒక కేసాంగులో ప్రత్యేకంగా కనిపించింది.

ఈ సమాలోచనలు కొనసాగకుండా చూడాలన్న దే కమ్యూనిస్టుల భావం అయినట్లయితే, ఈ పాటికేవారు వీటిని చెడగొట్టి వుండేవారని పర్య పామాన్యంగా మిత్రరాజ్యాల శిబిరాలు అభిప్రాయంతో భావిస్తున్నారు ఇక పోతే కమ్యూనిస్టు ప్రతినిధి వర్గంవారికి నిర్దుష్టమైన శాంతిని లేమి ఇంతవరకు రాకపోయినాయి అంటే, అందుకు తగినవిషయంలో రష్యా సైనికుల మధ్య తోచిన అభిప్రాయ భేదాలే కారణం అయి వుంటాయని వీరు భావిస్తున్నారు.

తూర్పు పాకిస్తాన్‌కు విదేశాల ఆయుధాలు

(1-వ పేజీ తరువాయి)

ఇండియా పన్నుకున్న పక్షాలవారు పాకిస్తాన్ ఒకవేళ సైనికబల ప్రయోగంతోనే ఎదుర్కొన్నా, అది దురాక్రమణక్రింద లెక్కకురాదు. అట్లా చెయ్యటంవల్ల కాశ్మీర్‌లో బహిర్యరాజ్య సమితి పరుపు ప్రతిష్ఠలను నిలబెట్టడానికి పాకిస్తాన్ మిలిటరీ పనియంచేసి సమితిని తోడ్పడింది అవుతుంది" అని పాకిస్తాన్ ముస్లింలీగు మాజీ అధ్యక్షుడు చౌదరీ ఖలీకుజ్జమాన్ నిన్ననిక్కడ ప్రకటించాడు.

"పండిట్ నెహ్రూపు లియాకతాలీఖాన్‌పు పడచిన వుత్తర ప్రత్యుత్తరాలను పరిశీలించి చూస్తే తేలేదేమంటే పాకిస్తాన్ పరిపాలకులకు నుంచి ఏమైనాసరే ఇండియా తనసైన్యాలను ఉపసంహరించక పలుచుకోలేదు. తన సైన్యాలు అధ్యక్షాన కాశ్మీర్‌లో రాజ్యాంగ పరిషత్తును కొలంబో పథకాన్ని నిర్ధారణ కతం కం పడినంతవరకూ ఇండియా కృతనిశ్చయమై వుంది తన ఈ పథకంతాన్ని అడ్డుకోవాలనుకున్నవారిని ఎక్కడికి గాని దురాక్రమణదారుగా పాకిస్తాన్ అవకాశం లేకపోలేదని, అన్ని పక్షాలకంటే తమకు ప్రజాపక్షము సన్నిహితమైందని ఆచార్య రంగాగారు నేడిక్కడ యు. పి. ఐ వారితో చెప్పారు "ఆగస్టు 25, 26 తేదీలలో ఢిల్లీయందు జరగబోయే సమావేశము కొనున్న ఆ కర్తవ్య పక్షమేళనము ఒక రాజకీయపంథాన్ని యేర్పరచి, ఇతర యావద్భారత పక్షాలతో రాయబారాలు చేసే అధికారాన్ని దానికి యిస్తుంది రాజకీయ జనరల్ ఎలెక్షన్లలో కర్షకుల రాజకీయ శేషులాభాలను రక్షించడానికిన్నీ, కర్షకులు మున్నగు గ్రామప్రజల అవసరాలనుబట్టి ఒక ఎన్నికల ప్రణాళికను, ఎన్నికల కార్యక్రమమును నిర్వచించడానికిన్నీ ఈ సమ్మేళనము ఆగస్టు 25, 26 తేదీలలో జరుగుతున్నది ఇతర పార్టీలతో ప్రమేయం లేకుండా చాలా రాష్ట్రాలయందలి కర్షకసంస్థలు రాబోవు ఎన్నికలలో స్వతంత్రంగా అభ్యర్థులను నిల్వబెట్ట నిశ్చయించినవి. యూనియన్ పార్లమెంటులో కర్షకులకు తగినంత ప్రాతినిధ్యము వుండడానికిగాను యావద్భారత పక్షములు కలసి పోరవలసిన అవసరం వుంది

కాశ్మీర్ సమస్య తనకు అనుకూలంగా పరిష్కారం కాకపోతే పాకిస్తాన్ బలప్రయోగానికి కూడా దిగడానికి వెనకాడదని లియాకతాలీఖాన్ తన ఉత్తరంవల్ల స్పష్టమైంది ఇల్లా భావించడానికి ఆధారం ఏమిటంటే, కాశ్మీర్ మీద దండయాత్ర చెయ్యవన్న తుక్క ఆయన నోటితో ఆయన యింతవరకూ అనలేదు పైగా కాశ్మీరు ఇండియాలో భాగం కాదంటూ ఆయన ప్రతివాదానికి కూడా దిగాడు.

కాశ్మీర్ మీద తమ సైన్యాలు దండయాత్ర చెయ్యడానికి వీలు లేకుండా భారతదేశం కాశ్మీరలో బందోబస్తులు కట్టుదిట్టంగా చేసివుంచిందన్న ఆగ్రహమే అసలు ఈ జిహాద్ ప్రచారం పాకిస్తాన్‌లో ప్రారంభం అవడానికి ముఖ్య హేతువు.

కాశ్మీర్‌లో రాజ్యాంగ పరిషత్తును సెలకొల్పడమేజరిగితే, ప్రజలయొక్క ఆందోళనకు పాకిస్తాన్ ప్రభుత్వం తట్టుకోవడం దుస్తరమని నిజదేశీయులలో బాగా కలుగకేయాలని పాకిస్తాన్ ప్రభుత్వం తంటాలు పడుతున్నది. కాని ఎంత నిజదేశీయులైనా ప్రజలలో అసలీ ఆందోళన ప్రచారము బయలుదేరదీసింది, ప్రభుత్వాయకులేమన్న విషయం వారికి తెలియకుండా వుండేదు పాకిస్తాన్ కాంటన్మెంట్లు అన్నీ యుద్ధవిరమణ పరిహర్దుకు చెతి వాటు దూరంలోవున్నాయి. రావల్పిండి ఊరికి 60 మైళ్ళ దూరంలో వుంది. రావల్పిండినుంచి శ్రీనగర్‌కు సక్కని రాజమార్గం వుంది, మూరీ, అబటాబాద్, డోమైల్, ముజాఫరాబాద్ ఈ అన్ని నగరాలకు రావల్పిండినుంచి పక్కాకోడ్లు వున్నాయి. యుద్ధవిరమణ పరిహర్దుమీద వున్న కొట్లి అనే గ్రామానికి జాలుపుకు 6 మైళ్లదూరంకూడా లేదు యుద్ధ విరమణ పరిహర్దుమీదవున్న కుపేక్ గఢీ అనే మరో గ్రామంలోనుంచిచూస్తే, పయాత్ కోటలోని చర్చిగోపురాలు అగుపడతాయి లాహోర్‌కు 85 మైళ్ళ దూరంలో అమృతసర్ వుంది ఇటీవల ఈ ఊళ్లమధ్య రాకపోకల సౌకర్యాలను పాకిస్తాన్ యింకా అభివృద్ధి చేసింది.

లియాకతాలీ పండితులవల్ల స్పష్టపడిన మరో విషయం ఏమిటంటే, జిహాద్ ప్రచారాన్ని పాకిస్తాన్ ప్రభుత్వం ఎంతమాత్రమూ అరికట్టకోరటం లేదుఅని పాకిస్తాన్ తన యీ వైఖరిని మార్చుకోనంతవరకు భారతప్రభుత్వం తన జాగ్రత్తమీద తానువుండవలసిందే.

స్థితిగతులు ఇట్లావుండగా ప్రధానమంత్రి పండిత నెహ్రూ లియాకత్ అలీఖాన్‌కు కలుసుకునే సౌకర్యం ఏమాత్రం లేదని విషయజ్ఞులు భావిస్తున్నారు.

పండిట్ నెహ్రూ ప్రత్యుత్తరం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: లియాకతాలీఖాన్ సందేశానికి భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఈవేళ సాయంత్రం ప్రత్యుత్తరం పంపుతాడని అధికారికంగా తెలియవచ్చింది

ఈ ప్రత్యుత్తరపాఠం ఎలావున్నదో ఇంతవరకు పల్లడికారకపోయినా, ఈ వేళ యిక్కడ ప్రకటించాడు

కాశ్మీర్ మీద గూడ కాడి చెయ్యడని లియాకతాలీఖాన్ హామీ యిస్తేగాని యుద్ధనిషేధ ఒడంబడిక అంటూ చేసుకోడం సాధ్యంకాదని పండిట్ నెహ్రూ అనుచింతనలడని అనుకుంటున్నారు పండిట్ నెహ్రూ ప్రత్యుత్తరం పత్రికలకు రేపు విడుదల చేయబడుతుంది.

గుర్మానీ అసందర్భ ప్రలాపం

లాహోర్, ఆగస్టు 3. పాకిస్తాన్ ప్రభుత్వంలో కాశ్మీర్ వ్యవహారాల శాఖకు మంత్రిఅయిన ఎం ఎ. గుర్మానీ ఈవేళ యిక్కడ "రక్షణదినోత్సవ" సమావేశంలో ప్రసంగిస్తూ భారత ప్రభుత్వంయొక్క దురాక్రమణ తంత్రం వారి బ్రాహ్మణ సామ్రాజ్యవాదం పాకిస్తాన్‌దగ్గర పాగిరాదక అన్నాడు

పాకిస్తాన్ శాంతిని వాంఛిస్తున్నదంటే దానిది దౌర్బల్య లక్షణంగా పరిగణించకూడదు. వివిధ సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవడమే పాకిస్తాన్ విధానం కాని యీ పాలు గేళ్లుగా ఇండియా ప్రవర్తన చూస్తే ఇండియా విషయం ఇందుకు పూర్తిగా విరుద్ధంగా వున్నది."

ఆంధ్రప్రజాపార్టీ భవిష్యత్తు

కార్యవర్గంలో ప్రకాశంగారి ప్రసంగం: కేంద్రపార్టీ పతాకవిర్ణయం

న్యూఢిల్లీ, ఆగస్టు 4: నేటి కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ కార్యవర్గసభలో భాషాప్రాతిపదికపై నిర్మాణసమస్య విచారణకు వచ్చింది ఈ సమస్యవిషయమై పార్టీ విధానాన్ని సూచించే నిర్ణయం నేటి అవరాహ్నం సమావేశంలో జరుగుతుందని అనుకొంటున్నారు

ఈ సభ నేటి ఉదయం మూడు గంటలసేపు జరిగింది ప్రజా కాంగ్రెసును ప్రజాపార్టీలో లీనం చేసే విషయమై గూడ సభ్యులు యిష్టాగోష్ఠిగా సంభాషణలు జరిపారు ఈ సంస్థ త్వరలో ప్రజాపార్టీలో లీనమైపోతుందని ఆశిస్తున్నారు. ఆంధ్ర ప్రజాపార్టీని యావద్భారత పక్షంలో లీనం చేసే పక్షపాతగూడ సభలో చర్చకు వచ్చిందని తెలుస్తున్నది. ఆంధ్ర ప్రజాపార్టీ వాయపడక్ష శ్రీ ప్రకాశంగారు ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆంధ్రప్రజాపార్టీ యావద్భారత పంక్షలో లీనమైపోవాలని ఇలా లీనంకాకపోయిన యెడల అది నాసురూపాలు లేకుండా పోతుందని చెప్పారు

ఈ ప్రచారం ఎంత విస్తృతంగా జరుగుతున్నది, ఏ లక్ష్యాల సాధనకై జరుగుతున్నది నిరూపించడానికి తగినన్ని ఉదాహరణలను మాత్రమే ఈ శ్వేతి పత్

ఆంధ్రపత్రిక ★ సారస్వతానుబంధం

1951 సం॥ ఆగస్టు 5-వ తేదీ, ఆదివారము

అణుశక్తి యుగజీవితం-౧

వర్తమానకాల అగమ్య గోచరావస్థలు

బెర్ట్రాండ్ రస్సెల్

ఈ కాలంలో మానవులలో కొన్ని ఆవరించి ఉంటున్న చిత్త ప్రవృత్తి ఎటువంటిదంటే, అసమర్థుని అగమ్య గోచరావస్థవంటిది మరొక మహా ప్రపంచ సంగ్రామంలోనికి మనము అప్రయత్నంగా కొట్టుకొని పోతున్నట్లుగా మనకు కన్పిస్తోంది. మేము పడగనిప్పి అడుతూ ఉంటే, దానినొక కప్పచింతగా చూచి వినోదిస్తున్నట్లుగానే, మనంకూడా ప్రస్తుత పరిస్థితులను పరికించి తలపంకిస్తున్నాము అటం బాంబులను గూర్చిన్నీ, హైడ్రోజను బాంబులను గూర్చిన్నీ రష్యనుసేనల విపరీతమైన సంఖ్యాధిక్యమును గూర్చిన్నీ, దారుణ దుర్భిక్షములను భీకర భీభత్సములను గూర్చిన్నీ కథలు చెప్పుతూ వింటూ కాలక్షేపం చేస్తున్నాము ఇటువంటి విషయాలను గూర్చి విషాదం పొందడానికి బదులుగా అంతిర్గతంగా వినోదిస్తున్నాము మనబుద్ధి వ్యంగాన్నూ, వక్రంగానూ రెండు విధాలుగాను ప్రవర్తిస్తు ఉంటుంది

యుద్ధం అనేది సంభవిస్తే, ఏదో ఒక విధమైన జీవిత ప్రవృత్తిని సర్వం అనవలసి వస్తుంది ఎందుచేతనగా, ధర్మసంఘర్షణ వచ్చినప్పుడు, ధర్మాధర్మ వివక్షణచేసి ధర్మ సమన్వయం చేసి కత్తియంచుమీద పడచినట్లుగా మధ్యేమార్గంగా పోవడం బాలాసుం దికి దుస్సహంగా దుర్భరంగా ఉంటుంది. అందు చేత ఏదో ఒక పక్షమువారిదే నిజమైన ధర్మమార్గం అని వాదిస్తాం. కారణమేమంటే, ఏ పక్షమువారిది మేలైన ధర్మమో నిర్ణయించకుండా మనం ఉండలేము. అనిశ్చయావస్థలో ఉంటే వాడు ఏ పని చేయడానికీ తోచక కర్తవ్యం తెలియని మూఢుడవుతాడు మన ధర్మసందేహం మనలను లోలోపల పీడిస్తూ ఉన్నప్పటికీ, దానిని పరిష్కారం చేసుకోకుండా, గోడమీద పిల్లి వాటంగా కాలక్షేపం చేస్తూ నిశ్చింతగా ఉండడం ఒక సుఖమైన పద్ధతిగా కన్పించినప్పటికీ, మన మనస్సు యీ విధంగా ధర్మసందేహాల పాలుచేసి కలత పెట్టుతూఉన్న వారి మీద అసహ్యం ఏర్పడి, వారియెడల అదే ఒకవిధమైన ద్వేషం విజృంభించిన కొద్దీ అది సంగ్రామ సంఘర్షణలోకి యీడ్చుకొని పోతుంది అయా రాజ్యాలవారు యీ మహాసంఘర్షణ సంభవించకుండా, అమహా నుడి గుండం లోకి కడపకుండా దూరంగా దానికి ప్రతిముఖంగా తొలగిపోతున్నామని భావిస్తూ ముందుకు వడుస్తున్నారు. కాని, నడ్డివారివలె నడుస్తూ అయిన నుడి సుండం వైపుకే దానికి సుముఖంగానే దారితీస్తున్నారు వారి జ్ఞానశ్రేణికి పొగమంచు తెరకమ్మినట్లుగా వారివారి వారికే కన్పించడం లేదు.

నేటి ధర్మసమస్యలు

యుద్ధంలో నిమిత్తం లేకుండానే పశ్చిమరాజ్య ప్రపంచాన్ని నిలబెట్టి రక్షించుకోగలమా? ప్రస్తుతం ఇది అన్నింటికన్నా పెద్దప్రశ్న. ఇదిగాక ఆసియా రాజ్యాల సమస్యలు, ఆఫ్రికా సమస్యలు, దక్షిణఅమెరికా సమస్యలు ఉన్నాయి ఇవన్నీ పాతకాలపు రాజకీయ సూత్రాలను అనుసరించడం వల్ల యీ సమస్యలను పరిష్కరించలేము కొరియాలో తిగాదా వచ్చింది ఆ సమస్యను పరిష్కరించడానికి పురాతనపద్ధతినే అవలంబించి, బలాబలములపరీక్షతో నేధర్మాధర్మ నిర్ణయం చేయవచ్చునని ఆలోచించిన వారు ఉన్నారు. అటువంటి వారికి దీర్ఘాలోచనగాని, దూరాలోచనగాని, ఉండదు అటువంటి వారికి సందేహాలు కూడా ఉండవు ఇటువంటి విషయాలలో బలాబలములవల్ల ధర్మ నిర్ణయం ఎట్లా జరుగుతుందయ్యా అంటే, పూర్వ మెకప్పుడు చైనా వారితో బ్రిటిషు వారికి వల్లమందు వ్యాపార విషయంలో జరిగిన యుద్ధం సంగతి జ్ఞాపకం చేసుకుంటే బోధ పడుతుంది. చైనావారికి వల్లమందు బ్రిటిష్‌వారి సప్లయి చేశారు వల్లమందును నిషేధించి దాని నిరసుమతి వ్యాపారాన్ని కూడా నిషేధం చేసినందికి యుద్ధం జరిగింది యుద్ధంలో గెల్చి వల్లమందు వ్యాపారాన్ని నిలుపబెట్ట గల్గినతర్వాత దానికి అలవాటు పడ్డ వాళ్లందరూ ఆనందించారు దానిని సప్లయి చేస్తున్న వారే తమ్ము పొలిటికల్ శత్రువులన్నారు

స్థూలను స్థూలంగా ఆలోచించి స్థూలంగా వ్యవహరిస్తాడు కాని పాత కాలపు రాజుల ధోరణిలోనివాడు. తన రష్యనుసేనలు ఇంగ్లండును ఆక్రమిస్తే, బ్రిటిష్ ప్రజలసందర్శిని పోనియటు రష్యా రైతులలాగున కయారు చేస్తే, ప్రజలసందర్శిని రాజకీయ ఖైదీలుగా పోరెత్తకుండా కట్టుదిట్టంచేస్తే, యీ ప్రజాస్వామ్య ప్రభుత్వ బంధములలోనుండి బ్రిటిష్ ప్రజలకు విరోధ కలుగచేసిన రక్షకుడు తానేఅని బ్రిటిష్ ప్రజానీకం అంతా తనకు జోహారులర్పించ గలదని స్థూలిను నమ్మకం.



సంఘం సజీవంగా నిల్చిఉంటుందని గాని నేను చెప్పడంలేదు. మాత్యిగాని, చోరీగాని శాస్త్రం నిషేధించిందగనుక అవి చెయ్యకూడదనే భావంతో కాకుండా, అటువంటి పనులపై వాంఛపోకుండా ప్రవర్తించే అటువంటి నూతనభావ సంకల్పముల కన్నింటికీ నీ విశాలమైన కాళం యివ్వాలి పాత నీతిశాస్త్రానికి బదులుగా నేను బోధించేది ఇదే. ప్రజలకు నిర్భయంగా వ్యవహరించే అవకాశం యివ్వాలి భయవిముక్తుడ కలుగచెయ్యాలి మనం సుఖపడవలె నంటే, ఇతరులను కష్టపెట్టి పీడించడంవల్ల సాధ్యంకాదని గ్రహించాలి ఇతర మానవులతో కలిసిమెలిసి సామరస్యంగా ప్రవర్తించడం వల్లనే సౌఖ్యంగాని, సౌఖ్యసాధన విధానంగాని సిద్ధించగలదని గ్రహించాలి ప్రజలు తమ సొంత వ్యవహారాలు విషయాలలోనేగాక, ప్రపంచ రాజకీయ వ్యవహారాలలో కూడా యీ విషయం గ్రహించి తదనుగుణంగా ఆలోచిస్తూ, ఆచరిస్తూ ఉంటే, ఎటువంటి క్లిష్టజటిల కఠినసమస్యలైనా కరిగి నీరైనట్లుగా పరిష్కారమైపోతాయి మంచు విడిపోయినట్లుగా విడిపోతాయి. ఆ పక్షం రమ్యమైన పర్వతశిఖరాలు మనకు కన్పిస్తూ ఉంటాయి అటువంటి మహోన్నత శాశ్వత శిఖరముల రమణీయ దృశ్య తేజము మన హృదయములోనికి ప్రవరించవలసిన దుండెల, "ఉత్తిష్ఠంతు భూతపిశాచాః" అన్నట్లుగా మన దుర్బలతలను దుస్సంకల్పములను మన హృదయమందిరముల పీడి బడలిపోగలవు.



రోడేషియా ఆంధ్ర అమెచ్యూర్ ఆర్టిస్టు అపోసిటేయిన్‌కారు, సినిమా నటుడు కె. రఘురామయ్యగారికి స్వాగతమిచ్చిన సందర్భంలో తీయబడిన ఫొటో-చిత్రం.

ఇటీవలి అతివృష్టివల్ల ఎర్రకాల్వపొంగి జలమయం చేసిన నిడదవోలు కాలూకా పందలూరుగ్రామం



రాజమండ్రి లూథరన్ హాస్పిటల్ డాక్టరు దుర్మరణం

రాజమండ్రి, ఆగస్టు 8: స్థానికలూథరిక్ మిషన్ హాస్పిటల్ డాక్టరు సిల్వెస్టర్ ఎ బర్గస్ గత 29వ తేదీనఉదయం 10-30 గంటలవేళ సైకిల్ మీద ధవళేశ్వరం వెడుతుండగా మార్గమధ్యంలో పెట్టు విరిగిపడి దుర్మరణంపాలై నారు ఈయన విశాఖపట్నం వైద్యకళాశాలలో యం బి బి యస్. పట్టం పుచ్చుకొన్నాడు. 1950 నవంబర్ నుంచి యీ మిషన్ హాస్పిటలులో పని చేస్తున్నాడు.

పరలోక ప్రవర్తిస్తాడు. ఎవ్వరికీ భయపడడు. ఎవరినీ ద్వేషించడు లోక సంహారకుడు కాడు, లోకానికిఅక్కరకువస్తాడు

పాత ధర్మసిద్ధాంతాల మూఢనమ్మకము లనేబంధములనుండి విడివడివిరోచన పొందినామని కొందరు భ్రమిస్తూ ఉంటారు. కాని, ఆ పాత సిద్ధాంతాలను వారు మరచిపోలేరు. కొత్తధర్మ సూత్రాలను వారు అనుసరించివప్పటికీ, తన్నూత్త ధర్మం వారికి రక్షకతం కాలేదు. ప్రాతి నిషేధాజ్ఞలతో కూడిన ధర్మసూత్రాలు! వారిని వెంటాడుతూనే ఉంటాయి ఫలానాపనిచేస్తేపాపం అని చెప్పి నిషేధించడం మూలంగా, దానిమీదనే అభిలాష ఎక్కువవుతుంది కాబట్టి నిషేధాజ్ఞలతో సంఘాన్ని కట్టుబాటు చేయడం ఉత్తమ సంఘ నీతిగాని, ప్రజాప్రభుత్వధర్మంగాని కాదు

భీతి లేని విమోచన కావాలి

సంఘాని కొక నూతన ధర్మమార్గమును నేనుబోధింపదలంచుచున్నాను పాతఉచూల ప్రకారంగా నేను బోధించేది ఇదే. ప్రజలకు నిర్భయంగా వ్యవహరించే అవకాశం యివ్వాలి భయవిముక్తుడ కలుగచెయ్యాలి మనం సుఖపడవలె నంటే, ఇతరులను కష్టపెట్టి పీడించడంవల్ల సాధ్యంకాదని గ్రహించాలి ఇతర మానవులతో కలిసిమెలిసి సామరస్యంగా ప్రవర్తించడం వల్లనే సౌఖ్యంగాని, సౌఖ్యసాధన విధానంగాని సిద్ధించగలదని గ్రహించాలి ప్రజలు తమ సొంత వ్యవహారాలు విషయాలలోనేగాక, ప్రపంచ రాజకీయ వ్యవహారాలలో కూడా యీ విషయం గ్రహించి తదనుగుణంగా ఆలోచిస్తూ, ఆచరిస్తూ ఉంటే, ఎటువంటి క్లిష్టజటిల కఠినసమస్యలైనా కరిగి నీరైనట్లుగా పరిష్కారమైపోతాయి మంచు విడిపోయినట్లుగా విడిపోతాయి. ఆ పక్షం రమ్యమైన పర్వతశిఖరాలు మనకు కన్పిస్తూ ఉంటాయి అటువంటి మహోన్నత శాశ్వత శిఖరముల రమణీయ దృశ్య తేజము మన హృదయములోనికి ప్రవరించవలసిన దుండెల, "ఉత్తిష్ఠంతు భూతపిశాచాః" అన్నట్లుగా మన దుర్బలతలను దుస్సంకల్పములను మన హృదయమందిరముల పీడి బడలిపోగలవు.

భూస్వామ్య సంస్కరణసంఘ నివేదిక:

ఒక పరిశీలన

శ్రీ నరసింహదేవర సత్యనారాయణ

ఆంధ్ర భాషను మహారాష్ట్ర భాష ద్వారా బోధించుటకు కేంద్ర పరిషత్తు యత్నించాలని కార్యకర్తలు అభిప్రాయ పడిరి

సారస్వత పరిషత్తు పరీక్షలకు విద్యార్థులను సిద్ధ పర్చుటకుగాను రాత్రి పాఠశాలను మహారాష్ట్ర ప్రాథమిక పాఠశాలలో ఇదేరోజు ఆరంభించినారు ఫీసుతో రెండు రాత్రి పాఠశాలలు పరిషత్తువి బొంబాయిలో పొగుచున్నవి.

ప్రభుత్వం అప్పీలు కొట్టివేత

సికిందరాబాదు, ఆగస్టు 8 మల్లమ్మ అనే ఒకామెను హత్యచేసినట్లుగా నేరం ఆరోపింపబడిన నాగడు అనే అతన్ని విడుదలచేస్తూ లోగడ గుల్బర్గా అడిషనల్ సెషన్సుజడ్జి విధించిన తీర్పుపై ప్రభుత్వంవారు హైదరాబాదు హైకోర్టులో దాఖలు చేసిన అప్పీలును హైకోర్టు డివిజన్ బెంచి వారు ఇవాళ కొట్టివేశారు

సంగతి పందర్భాలనుబట్టి చూడగా నిందితునకు ఈ దుష్కృత్యం లోపాలున్న విషయమై చాలా సందేహాలు పొడనూపుతున్నవనీ, కాబట్టి తాము కూడా సెషన్సు జడ్జి అభిప్రాయంతోనే ఏకీభవించవలసి వస్తున్నదనీ న్యాయమూర్తులు తమ తీర్పులో పేర్కొన్నారు

డా॥ బి సి. రాయ్

సికిందరాబాదు, ఆగస్టు 8 ఇండియన్ మెడికల్ కౌన్సిలు సమావేశంలో పాల్గొనవలానికై పడమటి బెంగాలు ముఖ్యమంత్రి డాక్టరు బి సి రాయిగారు ఈ 9వ తేదీనాడు హైదరాబాదుకు రానున్నారు.

వెంకట్రామా ప్రెస్ తాలూకు 10 వేల రూ. ల అపహరణ

డబ్బుతో సహా ముగ్గురి అరెస్టు

ఏలూరు, ఆగస్టు 2: ప్రాంతీయ డిప్యూటి పోలీసు సూపరింటెండెంట్ కె రామని మీనాక్షిగారు సబ్ ఇన్స్పెక్టరు యస్. కె పి గోపాలాచారి క్రిరామమూర్తిగారల సహాయంతో వల్లి, గత అర్ధరాత్రివేళ, మద్దిపల్లి సమీపంలో పరిపాలం గట్టుక్రింద రోకు పెట్టెలో పాతిపెట్టబడిఉన్న 9500/- రుల (అన్నీ 100/-ల నోట్లు) స్వాధీనం చేసుకున్నారు. మద్దిపల్లి యిటికి 4 మైళ్ల దూరంలో ఉన్నది.

జూలై 31వ తేదీన స్థానిక వెంకట్రామా ప్రెస్ వారు, తమ ప్రెస్ లో పని చేస్తున్న యస్. పేర్రాజు అనువతికి 10 వేల రూ.ల చెక్కును తూర్చి డబ్బు తీసుకొని రమ్మని యిచ్చారు

ఆ తరువాత అతను వచ్చి డబ్బును క్యాషియర్ యం. నరసింహారావుగారికి అయన యింటివద్ద ఇచ్చానని చెప్పాడు కాని డబ్బు తనకు యివ్వలేదని నరసింహారావుగారు చెప్పారు. పోలీసులు గతరాత్రి పేర్రాజును నరసింహారావు గారిని అరెస్టు చేసి, పేర్రాజు బందువు తాడెకొండ సుబ్బయ్య అనువాని సహాయంతో డబ్బు పాతిపెట్టిన చోటికి తీసుకొని వెళ్ళారు. సుబ్బయ్య గట్టుక్రింద త్రవ్వి 95 వందల రూపాయల నోట్లున్న రోకు పెట్టెను వెలికి తీశాడు. తరువాత సుబ్బయ్య యింట్లో 800/-లు దొరికినవి సుబ్బయ్యను, పేర్రాజు తాలూకా ఇంట్లో బంధువైన సి. రామయ్యను పోలీసులు అరెస్టు చేశారు నరసింహారావుగారిని నిర్దోషి అని వదిలివేశారు.

ప్రాంతీయ చారిత్రిక రికార్డుల పరిశీలన సంఘం

సికిందరాబాదు, ఆగస్టు 8. భారత చారిత్రిక రికార్డుల విచారణ సంఘంతో సరిపాటిగా పని చేయడానికై ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులైన జనాబాలీ యావర్జంగ్ గారి అధ్యక్షతను ఒక ప్రాంతీయ చారిత్రిక రికార్డుల పరిశీలనసంఘాన్ని హైదరాబాదు ప్రభుత్వంవారు ఏర్పాటు చేశారు. జెకంలోతిరిగి విషయ సామగ్రి సేకరించడానికి నాలుగు ఉపసంఘాలు కూడా ఏర్పాటు చేశారు

హైద్రాబాద్ మున్సిపల్ చట్టానికి త్వరలో ఆమోదం

సికిందరాబాదు, ఆగస్టు 8 హైదరాబాదు సంస్థానం తాలూకు పట్టణసంఘాలూ, నగర మునిసిపాలిటీలచట్టం వచ్చేవారంలో ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్షుని ఆమోదం పొందనున్నదని సంస్థానాల మంత్రివర్గం నుంచిఇక్కడికి వచ్చిన వర్తమానాన్ని బట్టి తెలుస్తున్నది. ఇందుమూలంగా 174 స్థానిక సంస్థలకు పరోక్షజన నోటింపుపద్ధతిన ఎన్నికలు జరిగే అవకాశ మేర్పడుతుంది

ప్రొద్దుటూరు పురపాలక సంఘ సమావేశం

ప్రొద్దుటూరు, జూలై 30 పురపాలక సంఘసభ్యులు యీ 25న సి ఎర్రమురెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైనారు పురపాలక సభ్యత్వాల గడువును 52 సవంబరు వరకు పొడిగిస్తూ ప్రభుత్వంపంపిన వుత్తరువును మరికొన్నింటితోపాటు రికార్డుచేశారు. స్థానిక సంస్థలచట్టం 308 ప్రకారం షర్వేసెం 518 రు స్థలాన్ని నిర్బంధంగా కొనాలని లోగడచేసిన తీర్మానాన్ని రద్దుపరిచారు. పంతిపేట ప్రాతిపదిక విద్యాసంస్థకు కొన్ని వస్తువులు కొనేందుకు రు 600/-మంజూరు చేశారు. మునిసిపల్ హైస్కూలులో ప్రస్తుతమున్న కొన్ని సెక్షనులు అట్టే పెట్టి, అదనంగా మరికొన్ని ఏర్పాటు చేయాలనీ మరికొంతమంది సిబ్బందిని యమించాలనీ ప్రధానోపాధ్యాయుడు పంపిన దరఖాస్తును మంజూరు చేశారు మునిసిపల్ నీటియంత్రాన్ని విద్యుచ్ఛక్తి సహాయంతో సం॥ 1కి రు 8187-8-0 ల వ్యయంపై నడుపనిశ్చయించారు హైస్కూలులో అదనంగా కొన్ని పెడ్డులు వేసేందుకు రు 500/- మంజూరు చేశారు హోమ్సుపేట రోడ్డు పక్కనుకాలువేసేందుకు కనీసపెండరు ఆమోదించారు (స్వ వి)

భక్త గోవిందదాసు ఆశ్రమము

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్టం తాలూకా, రావాడిగ్రామంలో అడ్డగర్ల పరిశ్రమారాయణ దాసుగారు శ్రీ భక్త గోవిందదాసు ఆశ్రమమును, ఇక్కడనె అడ్డగర్ల రామచంద్రుడుగారు రామమందిరమును నిర్మించారు దీనికి కావలసిన రూ 8 వేలలో రూ 2600 వసూలైనవి కర్నాటి అదినారాయణగారు రూ 100 విరాళమిచ్చారు.

కీ॥ శే॥ జయంతి జగన్నాథం పంతులు

ఖర్గపురం, ఆగస్టు 1: ఇదటి తెలుగు విద్యాపీఠమునకు అధ్యక్షులుగా ఉన్న శ్రీజయంతి జగన్నాథం పంతులుగారు నేడుస్వర్గస్థులైనారు వీరు యీ పట్టణం తెలుగు పిల్లలకు విద్యా సౌకర్యములు కల్పించుటలో అపారంగా కృషి చేశారు వీరి మృతి యీ పట్టణ ఆంధ్రులకు తీరనిలోటు. (స్వ వి)

ఆగస్టు 12 నుండి రేషన్ క్రమం వివరాలు

ప్రభుత్వ ప్రకటన

మదరాసు, ఆగస్టు 8: ఆగస్టు 12వ తేదీనుండి మదరాసు రాష్ట్రంలో నిర్బంధ రేషనింగ్ ప్రాంతాలలోను గ్రామాలలోను కార్డులు గలవారికి యీ దిగువ తెలియపరచిన విధమున రేషను యిచ్చుటకు ప్రభుత్వం ఉత్తరువు చేసింది

బియ్యం వాడకందార్లు: 6 ఔన్సుల బియ్యం గోధుమలు, మైలో, జొన్నలు లేదా రొట్టెయును ఇంకా 6 ఔన్సుల గోధుమలు, మైలో, జొన్నలు లేదా రొట్టె.

మిశ్రమ ఆహారందార్లకు: 8 ఔన్సుల బియ్యం, గోధుములు, మైలో, జొన్నలు లేదా రొట్టె దానితోపాటు 9 ఔన్సుల గోధుములు, మైలో, జొన్నలు లేదా రొట్టె.

జొన్నలు వాడకందార్లు 2 ఔన్సుల బియ్యం, గోధుములు, మైలో, జొన్నలు, లేదా రొట్టె దానితోపాటు 10 ఔన్సుల జొన్నలు, మైలో, గోధుములు, లేదా రొట్టె

మొత్తం రేషను మనిషికి రోజుకు 12 ఔన్సుల ధాన్యం 16 ఔన్సుల రొట్టెకు మించదు. కార్డుదారులకు కావలిస్తే బియ్యానికి బదులుగాని లేదా యితర ధాన్యాలకు బదులుగా గాని రొట్టె యివ్వవచ్చు ఏ ధాన్యముగాని కొనవలెనను నిర్బంధంలేదు

కాయకష్టం చేసేవారికి 16 ఔన్సుల రేషను యివ్వడమగును

మిగులు జిల్లాలలో మునిసిపల్ పట్నాలందు అమలునందుగల లాంఛన రేషనింగు ప్రదేశాలకు సయితం పైక్రమమే వర్తించును.

చౌకధర అంగళ్ళలో సయితం అగస్టు 12 నుండి యీ క్రింది క్రమం అనుసరించవలెనని బోర్డు ఉత్తరువు చెస్తున్నది.

(1) అనంతపూరు, ఉత్తర అర్కాడు, బళ్ళారి, చెంగల్పట్టు కడప, చిత్తూరు, కోయంబత్తూరు, కర్నూలు, నెల్లూరు, రామనాథపురం. సేలం, శ్రీకాకుళం, తిరునల్వేలి, తిరుచిరాపల్లి, విశాఖపట్నం, దక్షిణ కనరా దక్షిణార్కాడు జిల్లాలందు 3 ఔన్సు లబియ్యం 10 ఔన్సుల గోధుమ, జొన్నలు లేదా మైలో

(2) త్రిచ్చి, పడమర గోదావరీలు కృష్ణ, గుంటూరు నెల్లూరు నెట్టప్రాంతాలందు 4 ఔన్సుల బియ్యం 8 ఔన్సుల గోధుమలు, జొన్నలు లేదా మైలో.

(3) తంజావూరు జిల్లాయందును, ఉత్తరగోదావరీలు కృష్ణా, గుంటూరు నెల్లూరుజిల్లాల డెల్టాప్రాంతాలందు తీవ్రధాన్యసేకరణ అమలులో నుంచే ప్రాంతమున 8 ఔన్సుల బియ్యం 4 ఔన్సుల గోధుమలు జొన్నలు లేదా మైలో

మొత్తం రేషను మనిషికి 12 ఔన్సులుమించదు. రేషను ప్రమాణము పరుకు నిలవలమీద ఆధారపడును. బియ్యం ప్రమాణమును తప్ప, యితరధాన్యముల రేషను ప్రమాణములను అవసరమైతే మార్చుటకు కలెక్టరుకు అధికారం కలదు

సలహాసంఘం

ప్రకాశంగారికి సభ్యత్వం

మదరాసు, ఆగస్టు 2 మదరాసు నగర రేషనింగ్ సలహాసంఘమును ఈ క్రింది సభ్యులతో జూను 1 నుండి ఏడాది పర్యంతం పునర్నిర్మాణం గానిమ్మని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

మదరాసు కలెక్టరు (అధ్యక్షుడు) నగర రేషనింగ్ ఆఫీసరు (కార్యదర్శి) సివిల్ సప్లయిస్ డైరెక్టరు, కలెక్టరు, స్థానిక అసెంబ్లీ, మదరాసు మేయర్ల సంఘాధ్యక్షుడు, బియ్యం వర్తకుల సంఘాధ్యక్షుడు, మదరాసు మేయరు, టి. యు సి. యస్. కార్యదర్శి, శ్రీయుతులు ఆర్ సూర్యనారాయణరావు, టి. ప్రకాశం, ఎం కన్నియప్పన్, యస్. యస్ వరదాచారి, డా॥ రామచంద్రరావు, జి. రాజమన్నార్ చెట్టి, గుంటూరు వరసింహారావు, డా॥ యం. రామరావు, వి వెంకటస్వామి మాయుడు, వే వేదమాణిక్యం, ఏ అప్పాదురైపిళ్ళ, డా॥ ఆర్. సుదర్శనం, మహ్మద్ ఇస్మేల్, బేగం అమీరుద్దీన్, రహమత్ ఉన్నిసా బేగం, మిసెస్ రాజం అనంతరామన్, మిసెస్ ఫిలిప్సు. నగరంలోని 14 వర్కిలు రేషనింగ్ సలహాసంఘాల అధ్యక్షులు

కొత్తఅసెంబ్లీ భవనం

మద్రాసు, ఆగస్టు 8: మద్రాసు అసెంబ్లీకొత్తభవనం నవంబరు చివరకు ముగుస్తుందని ప్రభుత్వంవారు ఆశిస్తున్నారు. శబ్దవిపుల యంత్రశాలు విదేశాలనుంచి రావలసివున్నది. వీట్ల ఏర్పాటు స్థానికులచేతనే చేయిస్తారు

పులిచింతల ప్రాజెక్టు

మద్రాసు, ఆగస్టు 8. మద్రాసు ప్రభుత్వంవారు పులిచింతల ప్రాజెక్టును నిర్మాణం చేశారను విమర్శలకు భక్తవత్సలంగారు యీ విధంగాసమాధాన మిచ్చారు '-" మేము ఏర్పరుచుచున్న కార్యక్రమం మాకుఉన్నది మేము చేయగలిగింది చేశాము పులిచింతల ప్రాజెక్టేగాక అటువంటివి, మేలు చేయజాలనివి, చేయవలసినవి చాలా ఉన్నాయి మా కార్యక్రమం ప్రకారం మేము చేస్తాంగాని పథకాలు, తీర్మానాలు, ప్రకటనలవల్ల ప్రాజెక్టులు సిద్ధించవు మాకుసాధ్యమైనప్పుడు మేముచేస్తాము."

కొత్తగూడెంలో 'డి' తరగతి యిండ్ల దుస్థితి

ఒక ఇల్లుకూలుటచే 8 మందికి గాయాలు

కొత్తగూడెం, జూలై 30 నేటి ఉదయం సుమారు 10 గంటల వేళ రామవరంలో, ఓపపల్లె వెంకటి అనువతను నివసిస్తున్న "డి" తరగతి యిల్లు (క్వార్టరు) కూలిపోవుటచే ఎనిమిది మందికి గాయములు తగిలినవి వారిలో ఒక ముగురు స్త్రీలకి, ఒక బాలునికి చాలా తీవ్రమయిన గాయములు తగిలినవి వారినందరిని హాస్పిటల్ లో చేర్చారు

గతరాత్రి నుండి వర్షము నిపరీతంగా కురుస్తున్నది. గవర్నమెంటు రేబరువేల్ ఫేర్ ఆఫీసరుగారు, అసిస్టెంటు లేబరు కమిషనరుగారు, ఆ కూలిపోయిన యిల్లు సుచూచారు. తదుపరి, లేబరు యూనియన్ నాయకులు అబ్బయ్యగారు, ఛీఫ్ బిల్డింగ్ ఇంజనీయర్ డి ఆర్. కాలెగారు కూడా ఆ యింటిని చూచారు. పగటి వేళ అనుచవే ప్రాణాపాయము ఎవరికిని కలుగలేదు గాని, బాగా గాయములు తగిలిన స్త్రీ మాత్రము అపాయస్థితిలో నున్నట్లు తెలియుచున్నది

ఒక్కొక్క దానికి సుమారు రు 900/-లు ఖర్చు పెట్టి కంపెనీవారు యీ "డి" క్లాస్ క్వార్టర్లను కట్టించారు. కాని, మొత్తముమీద మాటికి ఏబది యిండ్లు, అపాయస్థితిలో ఉన్నవని భద్రపరచిన కాగితాలు చురుకుగా కూడా పని చేయుటలేదని మరమ్మతులు కూడా సరిగా లేవని కార్మికులు తెలుపుతున్నారు.

యిక ఎ వి. సి తరగతి క్వార్టర్లు కూడా చాలా హీనస్థితిలో నున్నట్లు తెలియుచున్నది ఒకసారి మరమ్మతుచేసిన యిండ్లు కూడ అంతకు పడబడులు యింకా హీనస్థితిలో నున్నట్లు కూడా తెలుస్తున్నది.

యింకా పెద్దవాలు పరిసే నూరవలు కూడా కన్పిస్తున్నవి కంపెనీ యిండ్లలో నివసించే ప్రతివారు, ఏ కొద్దిమందో తప్ప, క్షుభ్యముగా "డి" క్లాసులో నివసించేవారు చాలాఅందోళన పడుచున్నారు. యిదివరలో ప్రతి సంవత్సరము సున్నమువేసే యిండ్లకు, యిప్పుడు 3 సం॥లకు ఒకసారి అయినను సున్నములు కూడా వేయుట లేదట

యిక గుడిపెలలో నివసించేవారికి సరియైన గడ్డి, వాసముల సప్లయిలు కూడా లేవట్లు తెలుస్తున్నది

యూనియను నాయకులు, కంపెనీవారిని, కొన్ని కొన్ని స్థలములలో బేరాలాడి పనియించిన, అపాయస్థితిలో నున్నవారు తమ ప్రాణములను కాపాడుకొనుటకైనా పనికివస్తుందని నూచించినట్లు కూడా తెలియుచున్నది

ప్రత్యేకం, రామవరంలో చాలా "డి" తరగతి క్వార్టర్లు అపాయస్థితిలో నున్నట్లు తెలియుచున్నది. యీ వర్షములు యింకా 4,5 రోజులు ఉన్నచోయింకా చాలా యిండ్లు కూలిపోవువన పలువురు భయపడుతున్నారు.

ఉపాధ్యాయులకు ప్రాంతీయ భాషల్లో పరీక్ష

సికిందరాబాదు, ఆగస్టు 2: ప్రభుత్వ ఉన్నతపాఠశాలల్లోని ఉపాధ్యాయులకు ప్రాంతీయభాషల్లో పరీక్ష పెట్టడంలో అధికారుల విచక్షణను అధిక్షేపిస్తూ ఊడిపోయిన ఇద్దరు ఉపాధ్యాయులు చేసిన ఆరోపణలకు జవాబుగా హైదరాబాదు విద్యాశాఖ డైరెక్టరు సేటిదినం ఒక తిరుగు ఆఫీడవిట్టు దాఖలు చేశారు. తీసివేసిన ఉపాధ్యాయుల సంఖ్యనూ, కొత్తగా నియామకం చేసిన ఉపాధ్యాయుల సంఖ్యనూ ఇవ్వడంలో దరఖాస్తుదారులు చాలా అతిశయోక్తులకు పోయినట్లు ఆయన తన ఆఫిడవిట్టులో చెప్పారు ఈపరీక్షకు అందరు ఉపాధ్యాయులకూ పెట్టామన్నారు.

పాతవారికి కూడా పరీక్షపెట్టి పరీక్షలో గడతేరిన వారిని తీసివేయడం న్యాయంకాదంటూ అధికారుల మీద నూండమన్ ఉత్తరువు కోరవలె, అలా ఉద్యోగం పోగొట్టుకొన్న ఇద్దరు ఉపాధ్యాయులు—అబ్దుల్ సమద్, సయ్యద్ యాఖూబ్ అలీ అనేవారు హైకోర్టుకు అర్జీదాఖలు చేసుకొన్నారు.

కల్లోల ప్రాంతాలలో సంచార వైద్యశాలలు

సికిందరాబాదు, ఆగస్టు 8: ప్రజలకు వైద్య సహాయం సమకూర్చడం నిమిత్తం ఈనెల 2-వ వారంలో కమ్యూనిస్టు కల్లోలాలకు తావలమైన నల్గొండ, వరంగల్లు, మహబూబ్ నగరు కరీంనగరు. జిల్లాలకు కాలుగు సంచార వైద్యశాలలు పెట్టనున్నట్టు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. ఇందు మూలంగా హైదరాబాదు ప్రభుత్వానికి 2 లక్షల రూపాయలు ఖర్చు తగులుతుందట

హైద్రాబాదు సంస్థానంలో కమలానెహ్రూ ఆసుపత్రి

సికిందరాబాదు, ఆగస్టు 8 కవందల మంది రోగుల కాత్రయి నివ్వగలిగిన ఆసఫ్ నగర్ లోని కొత్త జనరల్ ఆస్పత్రికి కీర్తిశేషులైన శ్రీమతి కమలా నెహ్రూ పేరు పెట్టడానికి హైదరాబాదు ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది వచ్చేనెలలో ఈ ఆసుపత్రి ప్రారంభింప బడుతుంది.

సంస్థానంలో చిన్న పరిశ్రమల వ్యాప్తి

పంచవర్ష ప్రణాళిక

సికిందరాబాదు, ఆగస్టు 2: పంచవర్షాన్ని చిన్న యెత్తు పరిశ్రమలమయం చేయడానికి హైదరాబాదు ప్రభుత్వం వారు పంచవర్ష ప్రణాళిక కొరకాన్ని తయారు చేశారు సహకార పద్ధతిని సుమారు వెయ్యి పారిశ్రామిక సంఘాలనైనా నెలకొల్పి కుటీర పరిశ్రమలూ మొదలైన చిన్న యెత్తు పరిశ్రమలను సంస్థానమంతటా వృద్ధి పొందించవలెనని ఈ ప్రణాళిక ఉద్దేశ్యం

తెలంగాణాలో పోలీస్ ఉద్యోగుల పర్యటన

సికిందరాబాదు, ఆగస్టు 2 ఢిల్లీ-మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, మదరాసు, బీహారు రాష్ట్రాలకు చెందిన పోలీసు పెద్దలు ఇండియా ప్రభుత్వం వారి అపరాధ పరిశోధకశాఖ డైరెక్టరయిన మల్లిక్ గారి నాయకత్వంక్రింద తెలంగాణా కల్లోలిత ప్రాంతాల్లో వెయ్యి మైళ్ల మేర తిరిగి రావడానికి సంకల్పించుకొని, ఇవాళ మధ్యాహ్నము కారుల్లో బయలు దేరారు. ఈ జట్టుకు మార్గదర్శకులుగా హైదరాబాదు పోలీసు ఇన్ స్పెక్టరు జనరల్ పి. శివ మోహన్ప్పగారూ, డిప్యూటీ ఇన్ స్పెక్టరు జనరలు (వరంగల్ ప్రాంతానికి ప్రత్యేకాధికారి) జి. డబ్ల్యు. ఖోట్ గారూ వెళ్లారు.

వరంగల్లు, జిల్లా గొండి, ఖమ్మం పెట్టులు చూచుకొని, 5-వ తేదీ వాటికి ఈ జట్టువారు హైదరాబాదుకు తిరిగి చేరుకుంటారు దట్టమైన అడవులూ, దుర్గములైన కొండలుగుండా తిరిని తీసుకొని వెళ్లి, అవాచ్యాదికి మైన కమ్యూనిస్టు రహస్య స్థావరాలనూ, తమ వారు కమ్యూనిస్టులతో ఈ 18 నెలలుగా పాగిస్తూ వచ్చిన గొరిల్లా యుద్ధంతీరులూ, వారి పీడ పరికట్టడానికి తాము తీసుకొంటూవచ్చిన రక్షణ చర్యలూ వివరపరచడానికి మార్గదర్శకులు సంకల్పించారు.

5-వ తేదీనాడు ఈ పోలీసు పెద్దలందరూ హైదరాబాదులో సభ తీర్చి రాష్ట్రంలో కమ్యూనిస్టు పరిస్థితిని చర్చింపబోతున్నారు మల్లిక్ గారు ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

సంస్థాన మంతటా మంచివర్షాలు

హైదరాబాదు, ఆగస్టు 2: గతనెల మలిపగంలో సంస్థాన మంతటా ఎడతెగని మంచి వర్షాలు కురిశాయి. ఖారీఫ్ పంటలకున్ను, రాబీపరికిన్ను ఈ వర్షాలు మంచి దోహదమిస్తాయి. ఈ వానలకు సంస్థానంలో చాలా చెరువులు నిండినట్లూ, ఇందు మూలాన తీవ్రతమ నీరు పారుదలకి అవకాశం లభించినట్లూ ప్రభుత్వంవారు ప్రకటించారు.

మదరాసు ధరలు

మదరాసు ఆగస్టు 4

బంగారం-పెండి నేడుమధ్యాహ్నం 1 గంటకు వరకు 1-8 పవర్తదిబొమ్మ పేర్పుతూంగారు తులం 78 2 0 పెట్టాబంగారు తులం 115 4 0 మూస బంగారు 112 4 0 వీరపెండి తులం 100 8 (రేడి) 194 0-0 పెండి తులం 1-8 2 0-0

వేరుశెనగ (531 పౌ 1-8 ఎక్సుకోస్టు గింజంగుల సెమీస్ పేర్పుటాబ్బుతో వచ్చే) కడలి రు 185 190
వేరుశనగసూచి ఎక్సుపెల్లర్ బిలో 3% కాకినాడ (500 పౌ) రు 377, 379
కొబ్బరి నూనె (37½ పౌనుల గ్రా రేట్సు) ఒకటి-
కిలాల (ఎస్ ఎస్ (బాంబ్) రు 40 0 0

ఆము

హోమియో ఇన్‌స్టిట్యూటు

హోమియోపతి వైద్యశాస్త్రం - మాతృ భాషలోను పరభాషలలోను, పోస్టు ద్వారా పదిని డాక్టర్ పట్టం తీయవచ్చును వివరములకు, స్టాంపు పెట్టి వ్రాయుము 212, Edayar St Coimbatore.

శ్రీసీతానగరవీరాంజనేయ కంపెనీ

రిజిష్టర్డు నెం. 1147

మొగింపు తేది 5-9 51 డ్రా 15-9-51

టికెట్టు 1-కి రూ అణాలు మాత్రమే

మొత్తం నిర్ణయం 25,000

ప్రైజులు 1,500

మా కంపెనీ లక్కీ ప్రైజు టికెట్టు అమ్ముటకు విశాలాంధ్ర మంతటా 20% కమీషన్ పై ఏజంట్లు కావలయును 200 టికెట్లు అమ్మిన ఏజంటుకు ప్రత్యేక బహుమతులు యివ్వబడును 25 టికెట్లు పుస్తకము రు 10/- ముందుగా పంపినవారికే పంపబడును

వివరములకు :

శ్రీ సీతానగరవీరాంజనేయ కంపెనీ,

ప్రొ: టి. సుబ్బారావు,

వి సత్యన్నారాయణ,

వర్షరావుపేట, (గుంటూరు జిల్లా)

నోటీసు

ఏలూరు డి॥ ముఖ్ కోర్టులో

O. P. 16 of 1951

పిటిషనర్లు : పాహిని లక్ష్మీపరమమ్మ, పాహిని సోమశేఖరరావు

రెస్పాండెంటు :

పాహిని సత్యనారాయణ.

ఇందు మూలముగ తెలియ పరచునదేమనగా, 1-వ పిటిషనరు భర్తయున్న, 2వ పిటిషనరుతండ్రిని అయిన లేటు సూర్యనారాయణ, యేజారు ఇంపీరియల్ బ్యాంకులో కాష్టు పుంచిన బంగారు నాణ, నాలును కానుల బ్యాంకులో నిలవయున్న రు 88-13-6 లున్నూ తీసుకొనుటకు పిటిషనర్లకు సక్సెషన్ సర్టిఫికేటు ఇప్పించవలసినదిగా దాఖలు చేసిన యీ పిటిషనులో యెవరికి అయినా అభ్యంతరం లున్నయెడల 24-8-1951 తేదిన కోర్టు లోహాజరయి తెలుపుకొనవలసినదిగా యీ నోటీసు ప్రచురించడమయినది

ఫారిషీ శ్రీనివాసరావు,

బి. పి, బి. ఎల్., పిటిషనర్ల వకీలు.

ప్రకటన

శాయ్‌బాబా కన్సరన్సు

కారైకాల్ (ఫ్రెంచి ఇండియా)

కారైకాల్‌లో ఫ్రెంచి ప్రభుత్వంవారు, మేము లైసెన్సు లేకుండ కంపెనీ నడుపుతున్నామని మామీద కేసు వాయిదా చేసినారు అందువల్ల మావద్దనున్న టికెట్టులు, కొమ్ము యావత్తు కంపెనీకి సంబంధించినవి తనివయం శేలేవరకు పోలీసు వారి స్వాధీనములో వున్నవి కనుక పెద్దతో మాకు పంపిన మణి ఆర్డర్లు, రిజిష్టర్డు పోస్టులు పెండ్రుపుకు తిరిగి వాపసు చేయబడుచున్నవి

కావట్టి మా భావాదేవీలు కాకాలి కంగా విలువేయబడినవి కేసు పరిష్కారం అయినతరువాత తిరిగి పని ప్రారంభింపబడును మా కాకాదారులు, ఏజంట్లు దీనివిషయమై ఆందోళన పడ నవసరము లేదు

శాయ్‌బాబా కన్సరన్సు,

కారైకాల్ (ఫ్రెంచి ఇండియా)

దక్షిణ రైల్వే.

టేకు, తదితర కలపలు, చెక్కలు

పంకటు, ఈ రైల్వే బ్రాడ్‌గేజి విస్తరంలోని ఏరియాకు (బాంబేలో సహా మద్రాసునుండి వాల్తేరు, మద్రాసునుండి రాయచూరు, మద్రాసునుండి బెంగుళూరు వరకు) మీటర్‌గేజి విస్తరంలోని ఏరియాకు (గుంతకల్లునుండి బెజవాడ, కాట్పాడి నుండి గూడూరు, పాలాకుండి ధర్మవరం) సప్లయి చేయుటకు టేకు వేసిన టెండర్లు 21-8-51 మంగళవారము వగలు 12 గంట వరకు మద్రాసులోని పదరల్ రైల్వే చీఫ్ యింజనీరుగారిచే తీసుకొనబడును.

టెండర్లు నిర్ణీత ఫారములో పంపవలెను టెండరు ఫారం ఖరీదు రు 10/- (పది రూపాయలు) మద్రాసు 3, పదరల్ రైల్వే. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసరుకు చెల్లించి పదరు రశీదును చూపించి చీఫ్ యింజనీరునుండి టెండరు ఫారములను పొందవచ్చును టెండరు ఖరీదు యే సందర్భములోను వాపసు చేయబడదు

టెండరు ఫారములు 20 8 51 సోమవారము మ 3 గంట వరకు జారీ చేయబడును

టెండర్లు తమటెండరుతోపాటు ఒరిజినలులో యిరాకంటాక్టు క్లియరెన్సు సర్టిఫికేటు పంపవలసినదిగా కోరబడుచున్నారు

మద్రాసు 3, పదరల్ రైల్వే. ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్‌అకౌంట్సు ఆఫీసరుకు ముందుగా రు 2,000/-లు ధరావతు డిపాజిట్ చెల్లించవలెను

తక్కువ టెండరునుగాని మరి యే టెండరునుగాని అంగీకరింపవలసిన బాధ్యత చీఫ్ యింజనీరుకు లేదు

Edited Printed & Publeshid by S Sambhu Prasad at the Andhra Patrika Press No 7 Thambu Chetty Street, Madras.

క్రీడారంగం

ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు

మద్రాసు, ఆగస్టు 4 ప్రెసిడెన్సీ ఫుట్‌బాల్ టూర్నమెంటు నందు నిన్న సాయంకాలం, బకింగ్ హామ్ కర్నాటిక్ మిల్సు జట్టునకు, మినర్వా క్లబ్బు జట్టునకు జరిగినఆట 'డ్రా' అయినది రెండు పక్షములు చెరిరెండు గోలులు చేశారు ఈ రెండు జట్టులకు తిరిగి నేడు ఆట జరుగుతుంది

ఎం యు సి హాకీ

మద్రాసు యునైటెడ్ క్లబ్బు హాకీ టూర్నమెంటు నందు శుక్రవారం సాయంకాలం, కోలాఎలర్ గ్రీన్స్ జట్టునకు గవర్నమెంటు ట్రాన్స్‌పోర్టు (ఎ) జట్టునకు జరిగిన ఆట 'డ్రా' అయినది రెండు పక్షములు చెరిరెండు గోలులు చేసినవి బరోక ఆటలో గ్రాస్‌హోపర్సు జట్టు ఇస్లాంజింఖానా జట్టును 2-1 గోలులతో ఓడించారు నేడు చీపాక్ బాండర్సు జట్టునకు పెంగల్పట్టు పోలీసు జట్టునకును, పదరల్ రైల్వేస్ జట్టునకు, కాంబరం బి. ఎ. ఎక్ జట్టునకును ఆట జరుగుతుంది

కాలేజిలీగ్ ఆటల పోటీలు

మద్రాసు, ఆగస్టు 4: కాలేజిలీగ్ ఆటల పోటీలలో గత సాయంకాలం జరిగిన ఆటల ఫలితాలిట్లున్నాయి హాకీయందు సెంట్రల్ పాలీటెక్నిక్ అలగప్ప చెట్టియార్ టెక్నాలజీ కాలేజిని ఓడించింది. బాలీబాల్ యందు టీచర్సు కాలేజి సెంట్రల్ పాలీటెక్నికును; క్రిస్టియన్ కాలేజి ఇండియన్ మెడిసిన్ కాలేజిని; పచ్చయప్ప కాలేజి, పెటరినరీ కాలేజిని ఓడించినాయి. బాస్కెట్ బాల్ యందు క్రిస్టియన్ కాలేజి, ఇండియన్ మెడిసిన్ కాలేజిని; పచ్చయప్ప కాలేజి, పెటరినరీ కాలేజిని ఓడించారు.

బుచ్చిబాబు క్రికెటు టూర్నమెంటు

బుచ్చిబాబు మెమోరియల్ ఫీల్డు క్రికెటు టూర్నమెంటును మద్రాసు క్రికెటు సంఘం యీనెలలో నిర్వహిస్తున్నది. గత సంవత్సరం మాదిరిగానే యీ సంవత్సరంకూడ ప్రాంతముల పద్ధతిని జరుగుతుంది ఇందుకుగాను మద్రాసు నగరం మొత్తం 8 ప్రాంతాలుగా విభజించబడింది ఆ ప్రాంతములపేర్లు, ఎగ్మూర్, మైలాపూర్, ట్రిప్లికేన్, సెంట్రల్ మద్రాసు, దక్షిణమద్రాసు, ఉత్తర మద్రాసు, త్యాగరాయ నగర్, నుంగంబాక్కం. ఈ పోటీలు 12వ తేదీ ఆదివారంనాడు ప్రారంభమై, ఫైనలుఆట 25,26 తేదీలలో జరుగుతుంది.

ఐ ఎఫ్. ఎ. ఫుట్‌బాల్

కలకత్తా, ఆగస్టు 8. ఐ. ఎ. ఎఫ్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో పాల్గొనుటకు యీ సంవత్సరం జయంతిప్రాంతాల నుండి 15 జట్టులు వచ్చినవి ఇందులో బొంబాయి అమెచూర్సు, విశాఖపట్నం జిల్లా ఫుట్‌బాల్ సంఘం, అస్సాం ఫుట్‌బాల్ సంఘం మున్నగునవి ఉన్నవి.

రేడియో

ఆగస్టు 6 సోమవారం

తిరుచినాపల్లి

ఉ: 7 తెలుగున వా: 7-15 మద్రాసు (బి) వరకు 7-30 మద్రాసు వరకు 8 ఆంగ్లమున వా:

మ: 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు వ్యాసరచయితలు మాట్నూరి కృష్ణారావు ప్రసంగం ఎక్ బి ముదుంగరాయశర్మ 1 మద్రాసు (బి) వరకు 1-30 ఆంగ్లమున వా: 1-40 హిందీలో వా: 1-50 తెలుగున వా: 2 మద్రాసు (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆంగ్లమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు వక్తృత్వ విద్యావేత్తలు దేవీ ప్రసంగం - గద్యకథ. టామస్ వ్యాయాను పాఠము

సా: 5-30 ఎక్ పిరరావువరా 6 ఆంగ్లమున వా: 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6 20 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 6 30 గ్రామస్థుల కార్యక్రమం ప్రత్యేక దేవాలయములు పట్టిక తీరములో ప్రసంగం సస్యకాన్యపరకనము రచన రాయప్రోలు సుబ్బారావు విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం సంధ్యకాంతి కథానిక రచన మొవ్వరాంధ్రాణి 7-30 జంగిల శకుల 7-45 పుస్తక పరిచయము ఎం పరమేశ్వరగారు వ 8 ఎక్ పీతమ్మారావు వీణ 8-20 ఎక్ పిరరావువరా 8 40 ఎక్ పీతమ్మారావు వీణ 9 ఆంగ్లమున వా: 9 15 ఆంగ్లమున చర్చ 9-30 ముగింపు

మద్రాసు (ఎ)

ఉ: 7 స్వాగతము 7.30 ఎక్ శాంతిమతి 8 ఆంగ్లమున వా:

మ: 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 1 మహిళామండలి తమిళమున 1-30 ఆంగ్లమున వా: 1-40 హిందీలో వా: 1-50 వీణ సంగీతం (బి) ఎం ఎం మారియప్ప టి. ఆర్ మహాలింగం అకాపంగేషకర్ 2-10 (బి) వరకు 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థులకు ఆంగ్లమున 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు తమిళమున 4 30 పాశ్చాత్య సంగీతం (బి)

సా: 5-30 ఎక్ కె వేద 6 ఆంగ్లమున వా: 6 10 స్థానిక ప్రకటనలు వాతావరణము 6-20 కెన్నకం వరదరాజులు వీణ 7 కీర్తమంజరి (బి) భోజ కృష్ణకర్తి మాకాప్పార్, కె హనుమాన్ 7-30 యువజనగోష్ఠి ఆంగ్లమున 7-50 కాలేజిదార్ (బి) 8 (బి) వరకు 8 30 మువ్వార్‌గుడి ఎక్ బాగరాజయ్యర్ 9 ఆంగ్లమున వా: 9-15 హిందీపాఠము తమిళమున 9-30 (బి) వరకు 10 30 ముగింపు

మద్రాసు (బి)

ఉ: 7 తెలుగున వా: 7-15 బెంగళి వైద్యనాథ భాగవతార్ (బి) 7-30 (ఎ) వరకు

మ: 12 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థులకు వ్యాసరచయితలు మాట్నూరి కృష్ణారావు ప్రసంగం ఎక్ బి ముదుంగరాయశర్మ బృందగానము 1 కీర్తమూలిక (బి) 1 30 (ఎ) వరకు 1-40 వీణ సంగీతం (బి) డి కె పట్టమ్మాళ్ 4 ఎం తురాని 1-50 తెలుగున వా: 2 కొరియెల్ నిలయ విద్యాసుడు 2-15 (ఎ) వరకు 4 ప్రాథమిక పాఠశాలా విద్యార్థులకు ప్రత్యేక విద్యావేత్తలు దేవీ ప్రసంగం గద్యకథ. టామస్ వ్యాయాను పాఠము

సా: 5 30 (ఎ) వరకు 6 20 సాయంసంగీతం (బి) 6-30 గ్రామస్థుల కార్యక్రమం ప్రత్యేక దేవాలయములు పట్టిక తీరములో ప్రసంగం సస్యకాన్యపరకనము రచన రాయప్రోలు సుబ్బారావు విశేషాలు ప్రకటనలు ధరలు వాతావరణము 7 తెలుగున వా: 7-15 గ్రామస్థుల కార్యక్రమం సంధ్యకాంతి కథానిక రచన మొవ్వరాంధ్రాణి 7-30 జంగ్రపమ్మేశకనము 7-45 మంగళాశమున ప్రసంగం 8 సుశీలా ఆచ్యుత రామన్ 8-30 (ఎ) వరకు 9-15 గాజులచేరం నాటక 9-30 రామ్నాడ్ ఎ వేణుగోపాలన్ తమిళిక 10 సినిమా పాటలు (బి) వాయిలై మంత్రి కుమారి మణిజేంబరై రైలుమజ్జా పల్లాటి యుద్ధం, మగ్‌రూర్, లాజపార్ తోకి 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ: 7 తెలుగున వా: 7-15 తెలుగు హిందీలో వేద కార్యక్రమ సమీక్ష 7-30 ఎం పీతారామానుజాచారి 7-50 ప్రసన్నాంధ్ర (బి) 8 ఆంగ్లమున వా: 8 15 ఇయార్ పైరవ కమలాబాయ్ పోకడార్ 8 30 కుమార భగవాన్ రావు 8 45 బాపనీర్ కమలాబాయ్ పోకడార్

మ: 12 30 కరవేకీగాయెకి (బి) 1 మహిళ సమాజం ఇందిరం నాటక రచన ఎక్ లింగమూర్తి స్వాతంత్ర్య గీతాలు (బి) 1 30 ఆంగ్లమున వా: 1 40 వీణ (బి) 1-50 తెలుగున వా:

సా: 5-30 కన్నడమున కార్యక్రమం 6 ఆంగ్లమున వా: 6 10 స్థానిక ప్రకటనలు 6-20 పి. దుక్కిలి 6-35 ఉగాదారం లేఖలు గ్రామ ఉత్తరాలకి జవాబులు 6-45 గ్రామసీమ కథా కీర్తనా 7 తెలుగున వా: 7-15 గ్రామసీమ కాలకీయ విజ్ఞానము పోలువిలువ ప్రసంగం పల్లెజనము రూపకము విశేషాలు వాతావరణము 8 15 హిందీ సమీక్ష 8-30 ఎం పీతారామానుజాచారి 9 ఆంగ్లమున వా: 9-15 హిందీలో వా: 9-30 అక్కినపల్లి (బి) 10-15 ముగింపు.

కాంగ్రెసు భవిష్యత్తు

కిద్వాయి అభిప్రాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 3 ఇండియా ప్రభుత్వ మంత్రివర్గములోని తమ పదవికి రాజీనామానిచ్చిన రఫీ అహమ్మదు కిద్వాయిగారు నేడు యీ క్రిందిరీతిగా ఒక ప్రకటనచేశారు -

కాంగ్రెసు మహాసభవారు చిరకాలముగా సంకల్పించుచుండిన కార్యవిధానములను అమలుపరచ పలెనంటే కాంగ్రెసు ప్రముఖులందరూ కాంగ్రెసును విడిచి బయటకువచ్చి ఒక స్వతంత్రపక్షంగా చేరాలి అప్పుడు మన కోరికలు నెరవేరుతాయి స్వరాజ్యం వచ్చినతర్వాత కాంగ్రెసుసంస్థ ఉండవక్కరలేదని గాంధిమహాత్ముడు ఇదివరకే సలహాయిచ్చారు కాంగ్రెసు సంస్థలో పతనం సంభవిస్తుందని ఆయన ఉపదేశించాడు. కాని ఆయన సలహా మనము వినలేదు కాని, ఆయన చెప్పిన అంశ పతనము కాంగ్రెసులో ప్రారంభమైంది కాంగ్రెసు అంతా భ్రష్టమౌతోంది కాంగ్రెసు ప్రభుత్వ వర్గము తలపెట్టిన కార్యవిధానములను అమలుపరచుటకు కాంగ్రెసు సంస్థ తోడ్పడుటలేదు నేనున్నూ, ఏపి జైను గారున్నూ కలిసి ఇటీవల చేసిన ప్రకటన మూలంగా కాంగ్రెసు ప్రెసిడెంటుకు చాలా ఆగ్రహం వచ్చింది కాంగ్రెసు మంత్రివర్గంయొక్క పథకములకు కాంగ్రెసు సంస్థలోని పెద్దలు తోడ్పడటంలేదు పీపిల్ ఆఫ్‌ఇండియా పాపులేషియొక్క వ్యవసాయక్షేత్రంలో మిగిలిన ధాన్యాన్ని గవర్నమెంటు వారి ధాన్యసేకరణ ఆఫీసర్లకు ప్రాముఖ్యం కంటు లేటుకు యిచ్చివేయడానికి అనుమతించవలెనని పురుషోత్తమదాసు టాండనుగారిని కోరగా, మిగిలిన దానిని పశువులకు మేతగా వినియోగించండిగాని గవర్నమెంటుకు యివ్వద్దని చలహా చెప్పారు. కాంగ్రెసు మహాసభ ఎన్నికల ప్రచారానికి తయారు చేసిన ప్రణాళికలోని అంశములన్నీ మంచివనే మమ్మకం కాంగ్రెసు ప్రెసిడెంటుకు ఉన్నదా అని నేను ప్రశ్నిస్తున్నాను. నే చేసిన ప్రకటనలో పశ్చాత్తాపపడవలసిన విషయాలు ఏమీలేవు. పండితి నెహ్రూ నిర్వహించేటటువంటి కార్యవిధానాలు ప్రణాళికలు చాలా గొప్పవి. ఆయన యందు ప్రజలకు చాలా గౌరవం ఉంది కాని, ఆ సంకల్పములను అమలుపరచడానికి కాంగ్రెసు పార్టీ కలిసిరావడం లేదు

కిద్వాయిగారి ప్రకటన విషయమై మీ అభిప్రాయమేమిటి యని ప్రశ్నింపగా అందుకు పురుషోత్తమదాసు టాండనుగారు ఏమీ చెప్పలేదు కిద్వాయిగారి రాజీనామాసంగతి కాంగ్రెసు వర్కింగు కమిటీ మీటింగులో చర్చింపబడునో లేదో చెప్పజాలనన్నారు.

నేడు సాయంకాలము 4 గంటలకు కిద్వాయిగారు తమ వ్యవహారశాఖాధికారమునుఆరోగ్యశాఖామంత్రి యగు రాజకుమారీ అమృతకౌరుగారికి ఒప్పగించిరి.

కిద్వాయ్ స్థానంలో మరొకరి నియామకం జరగదట

న్యూఢిల్లీ, ఆగస్టు 1 కేంద్రమంత్రి రఫీ అహ్మద్ కిద్వాయ్ రాజీనామాను ప్రధానమంత్రి పండిత నెహ్రూ అంగీకరించే పక్షంలో కిద్వాయ్ స్థానంలో మరొకరిని నియమించడం జరుగదని తెలుస్తున్నది రవాణా శాఖకార్యాల శాఖను పండితనెహ్రూకాని, ఆరోగ్యశాఖామంత్రి రాజకుమారి అమృతకౌర్ గాని నిర్వహించవచ్చును.

పసిఫిక్ ఒప్పందం

వాషింగ్టన్, ఆగస్టు 2 అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజీలాండ్‌ల మధ్య నిశ్చయించబడ్డ పసిఫిక్ ఒప్పందం మీద, శాన్‌ఫ్రాన్సిస్కోలో జపాన్ సంధి ఒప్పందపు సమావేశం జరగటానికి కొంచెం ముందుగా, భాగ్యమయిన సంతకాలు జరుగుతవని నేడు అధికారకీర్తిగా తెలుస్తున్నది జులై 1వ తేదీన దీనిమీద తొలి సంతకాలు జరిగినవి

ఎన్నికలకు ముందే ఆంధ్రరాష్ట్రం

కాంగ్రెసు అధ్యక్షునికి కాళేశ్వరరావుగారి విజ్ఞప్తి

విజయవాడ, ఆగస్టు 1 విశాలాంధ్ర మహాసభ అధ్యక్షుడు అయ్యదేవర కాళేశ్వరరావుగారు, ఎన్నికలకు ముందే ఆంధ్ర, సంయుక్త కర్ణాటక రాష్ట్రముల నిర్మాణావశ్యకతను తెలుపుతూ, కాంగ్రెసు అధ్యక్షునికి లేఖ వ్రాశారు ఈ లేఖప్రతిని, కాంగ్రెసు కార్యదర్శి కళా వెంకట్రావుగారికి కూడా పంపారు.

కాళేశ్వరరావుగారి లేఖలో యిలా ఉన్నది

"భాషాప్రయుక్తంగా రాష్ట్రాలను త్వరలో నిర్మించాలనే విషయం మళ్లీ ఆగస్టు 12వ కాంగ్రెసు కార్యవర్గ సమావేశంలో చర్చకు రాగలదని తెలుసుకొని చాలా సంతోషిస్తున్నాను, హైద్రాబాద్ రాజధానిగా, నైజాం రాజప్రముఖుగా, పెంటనే విశాలాంధ్రను యేర్పాటు చేయవలసిందని కోరుతూ, యీ జులై నెలారంభంలో భారత ప్రధాని పండిత నెహ్రూకు నేను ఒక విజ్ఞాపన పంపాను ఈవిజ్ఞాపన్నపతిని మీకూ పంపాను బెంగుళూరులో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సంఘసమావేశంలో, భాషా రాష్ట్రాలను గురించి నేనూ మాట్లాడడం, అందుకు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ సమాధాన మివ్వడం మీకు జ్ఞాపకం ఉండిఉంటుంది పండితి జవహర్‌లాల్ నెహ్రూ కాకిచ్చిన సలహా ప్రకారం హైదరాబాద్ విభజనకు పట్టుబడుతూ ప్రభుత్వానికి చికాకు కల్గించకుండా ఉండాలని నిశ్చయించుకొన్నాను ఈ సమస్యా పరిష్కారాన్నిభవిష్యత్తుకువదలి వేయదలచాను అయితే, మద్రాసు రాష్ట్రంలోఉన్న ఆంధ్రజిల్లాలను, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంగానూ, మైసూరు సంస్థానానికి మద్రాసు బొంబాయిలలోని కర్ణాటక ప్రాంతాలనుచేర్చి, సంయుక్త కర్ణాటక రాష్ట్రాన్నిన్, ఎన్నికలకుముందే, యీపని జరుగబోయే పార్లమెంటులో చట్టంద్వారాయేర్పాటుచేయడం అవసరమని నేను గట్టిగా మనవిచేస్తున్నాను. కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలో, భాషారాష్ట్రముల విషయం చేర్చినంతమాత్రాన కొన్ని దశాబ్దాలుగా భాషా రాష్ట్రాలకోసం పరితపించే వారికి సంతృప్తి కాకపోదు ఎన్నికల ప్రణాళిక 28వ పేరాలోని పదజాలం, అసంతృప్తికరంగా ఉన్నది. అందుకు పండితి నెహ్రూ వివరణగూడా ఆశాజనకంగా లేదు. భాషారాష్ట్రముల విషయమై ప్రజలలో సహనం నశించిపోయింది కుక్క వాగ్దానాలను నమ్మి యింకెంత కాలమో ఓపికపట్టి ఉండలేరు. గత నెలరోజులుగా ఆంధ్రజిల్లాలలో కారి నడకన గ్రామ గ్రామానికి, స్వామి సీతారాం సాగిస్తున్న యాత్ర, మహాత్ముని జన్మదినానికి (అక్టోబరు 2) కు ముందే ఆంధ్రరాష్ట్రం యేర్పడాలని ఆందోళన చేయండని ఆయన ప్రజానీకానికి చేస్తున్న ఉద్బోధ, ప్రజాబాహుళ్యం ఆయన యాత్రపట్ల చూపుతున్న ఆత్యుత్సాహము, స్వామిజీ, ఆయన అనుచరులనేకమంది ఎంతటి త్యాగాలు చేయడానికైనా కృతనిశ్చయులు కావడం, వీటన్నింటినీ, భారతీ ప్రభుత్వము, కాంగ్రెసు కార్యవర్గము లేశకాగాత్రోసి చేయతగినవిగా వీ తీవ్రంగా ఆలోచించాల్సినవి విషయాలు మద్రాసురాష్ట్రంలో నివసిస్తున్న ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రాన్ని యెంతగాఢంగా కాంక్షిస్తున్నారో తెలుపుటకు యివి ప్రత్యక్ష కారణములు స్వామి సీతారాం గాంధీ శిష్యకోటిలో ఉత్తముడు ఆయనను ఆంధ్ర వినోభా భావే అని పిలువవచ్చు కేంద్రంలో ఉన్న కాంగ్రెసు ప్రభుత్వం, యీ ఉద్యమాన్ని గ్రహించి, తృప్తిపరచడానికి పూనుకోక పోయినట్లయితే, వచ్చే ఎన్నికలలో తీవ్రపరిణామాలు సంభవించవచ్చు

ఎన్నికలకు ముందే, ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలను యేర్పాటుచేయాలనే నా కోరిక క్లిష్టమైనదిగాని, అసాధ్యమైనదిగాని కాదు.

1950 జనవరిలో యేర్పాటైన విధి జనసంఘం, ఆంధ్రరాష్ట్రానికి సంబంధించిన విశాలాన్నీ తియారుచేసింది కాని పష్టపరిహారం విషయంలో సభ్యులలో అభిప్రాయ భేదం ప్రతిష్టంభనకు కారణమైనది అప్పుడు వ్యవహారం ఎక్కడ ఆగిపోయిందో, అక్కడినుంచీ యిప్పుడు పని ప్రారంభించాలి. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధిపత్యంక్రింద ఉన్న ఆంధ్రప్రాంతాలనే ప్రత్యేక రాష్ట్రంగా యేర్పాటు చేయాలి. ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు నిర్ణయానికి ఒక సరిహద్దు సంఘాన్ని నియమించాలి ఆంధ్ర రాష్ట్రమునకు కావలసిన పష్టపరిహారము మొత్తమును, ఆ మొత్తమును చెల్లించవలసిన గడువును, కేంద్రప్రభుత్వమే పరిష్కరించాలి శాశ్వత రాజధాని నిర్ణయమయ్యేవరకూ, ఆంధ్ర రాజధాని మద్రాసులోనే ఉండవచ్చు"

నా యీ లేఖను కార్యవర్గ సమావేశంలో చర్చించాలని మనవి

పెరుమాళ్‌స్వామి రెడ్డిగారి పర్యటన

మదరాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ పెరుమాళ్ స్వామిరెడ్డిగారు 8 తేదీ బుధవారి పళని, దిండిగల్ చూచుకొని 6 తేదీ మదరాసు చేరుకుంటారు.

చేనేత పరిశ్రమరక్షణకు శాసనం

పెరుమాళ్‌స్వామిరెడ్డిగారి హామీ

మద్రాసు, ఆగస్టు 4 చేనేత పరిశ్రమ కాళ్ళతో రక్షణకుగాను ప్రభుత్వం వారు ఒక బిల్లును అసెంబ్లీలో తేనున్నారని మద్రాసు ప్రభుత్వ పరిశ్రమల మంత్రి సి పెరుమాళ్‌స్వామిరెడ్డిగారు నిన్న సాయంత్రం డా॥ పి. వరదరాజులునాయుడుగారి అధ్యక్షతను సేలంనుంచి వచ్చిన చేనేత రాయబారవర్గ విజ్ఞప్తికి సమాధానంగా హామీ ఇచ్చారు రాయబార వర్గం వారు చేనేత వారికి ఒక్కొక్కరికి రూ. 50/-బుణాలు ఇవ్వాలనీ, నూలు ధరతగ్గించాలనీ ప్రభుత్వం పరిశ్రమకు రక్షణ ఇవ్వాలనీ కోరారు

మంత్రిగారుసమాధానమిస్తూ పశ్చిమ గోదావరి జిల్లాలో చేనేత వారికి రు. 25/-చొ॥న బుణాలు ప్రభుత్వంవారు ఇస్తున్నారనీ, దాని ఫలితాలు చూచి ఇతరత్రా ఆ పద్ధతిని వ్యాపింపచేసే పంగతి ఆలోచిస్తామన్నారు ప్రస్తుతం నూలు పంపకం సహకార సంస్థలద్వారా జరుగుతోందనీ, ముతాదార్లనుచేర్చే విషయం ఆలోచిస్తామనీ అన్నారు నూలు ధరలగూర్చి రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏమీ లేదనీ, బాధ్యత కేంద్రప్రభుత్వం వారిదనీ చెప్పారు.

ప్రభుత్వం ప్రతిపాదించనున్న బిల్లులో చేనేత వస్తువుల ప్రాముఖ్యాన్ని నిలబడానికి, జాన్యాను, నేత, కొన్ని కళల ప్రత్యేకత నిలబెట్టడానికి యత్నం చేయదలచామని మంత్రిగారన్నారు జిల్లా చేనేత సంఘాలు స్థాపించదలచామన్నారు.

ప్రత్తి వ్యాపారాలలో మధ్యవర్తులు

మద్రాసు, ఆగస్టు 8: ప్రాంతీయ సలహా సంఘాలు ప్రత్తి ధరను నిర్ణయించి, కోటాలను పంచుచున్నందున మధ్యవర్తుల నియామకం అనవసరమని మద్రాసు ప్రభుత్వం గాంధిచేత వాదనలోని సిద్ధాంతాన్ని భారత ప్రభుత్వమువారు అంగీకరించారనీ, ఇది ఆయా రాష్ట్రాల అవసరాలను బట్టి అమలు జరుపబడుతుందనీ, మిల్లులతో ఆదిమండీ ప్రత్యక్ష సంబంధం ఉన్న వర్తక ప్రాంతాల్లో మధ్యవర్తులను తీసివేస్తారని ఆశిస్తున్నామనీ మద్రాసు ప్రభుత్వ అభివృద్ధిశాఖ కార్యదర్శి లోకోప్రభుగారు పత్రికా ప్రతినిధులతో నేడు తెలిపారు రాజపాలెం ప్రత్తి విశేష లక్షణం గమనించి ఆయా ప్రత్తిధరలు నిర్ణయింప బడగలవన్నారు

మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు అధ్యక్షత

బాపూహరిజన సేవాసంఘ సూచన

మద్రాసు, ఆగస్టు 8 బాపూజీ హరిజన సేవాసంఘ సభ్యుల అత్యవసర సమావేశము నిన్న సాయంత్రం గురుస్వామినగరు హరిజనవాడలో సంఘ కార్యాలయమందు వన్నే చెంచయ్యగారి అధ్యక్షతన జరిగింది ఇటీవల మద్రాసు ఆంధ్రజిల్లా కాంగ్రెసు పంచాయితీదార్ల సమావేశంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు నీలం సంజీవరెడ్డిగారు ప్రసంగిస్తూ, యీజిల్లా కాంగ్రెసుకు హరిజనుణ్ణి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవండని సలహా యిచ్చినందుకు వారినభినందిస్తూ, యీ సలహా ప్రకారం సుప్రసిద్ధ హరిజన సేవకుణ్ణి అధ్యక్షునిగా ఎన్నుకొనండని, పంచాయితీదార్లకు పథవారు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెసు నుండి వైదొలగినవారు, తిరిగి కాంగ్రెసులో చేరుటకు యింకా గడువు యివ్వాలని సంజీవరెడ్డిగారిని కోరుతూ తీర్మానించారు.

చెరుకుపంట అంచనా

మదరాసు, జులై 31. చెరుకుపంట నిరుటికన్న 20 6% ఎక్కువై ఈ సంవత్సరం ఏప్రియల్ 25 వరకు 2,18,670 యకరాల్లో చెరుకు సాగైనదని మదరాసు ప్రభుత్వ ఆర్థిక సలహాదారుడు వేణుగోపాల్ ప్రకటనచేశారు

నిరుడు 181,880 యకరాల్లో చెరుకు వేశారు నులజార్, నీలగిరి, నెల్లూరు జిల్లాలలోతప్ప మిగిలినవన్నీ జిల్లాలలో చెరుకుపంటక్రింద విస్తీర్ణం పెరిగింది. నెల్లూరు ధర ఎక్కువగా వుండుట ఒక కారణమై వుండవచ్చును. ఈసంవత్సరం అందరాలలో సుమారు 30 వేల యకరాలలోని రకూన్ చెరుకు కూడా చేరివుంది చాలా జిల్లాల్లో చెరుకుపంట సమానులో అవుతోంది. ఈసంవత్సరం పంట తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లో మామూలుగనూ, మిగిలిన జిల్లాల్లో తగ్గవచ్చునిఅనుకుంటున్నారు ఈసంవత్సరం 606550 టన్నుల బెల్లము తయారయ్యే 5,557,450 టన్నుల చెరుకు వుత్పత్తి అంచనా వేశారు నిరుటికన్న చెరుకు వుత్పత్తి 20 5% బెల్లం వుత్పత్తి 21 2% పెరిగిందని ఆర్థికసలహాదారుడు తెలిపారు.

సంబా గోధుమలు

మదరాసు, ఆగస్టు 8 ఇండియా ప్రభుత్వం మదరాసు రాష్ట్రానికి 150 టన్నుల సంబా గోధుమల కోటా ఇటీవల యిచ్చినట్లు తెలుస్తోంది ఈసరుకు హైదరాబాదునుండి రావటానికి ఒక నెలపట్టవచ్చు.

కార్మికుల శ్రేయస్సుకు ప్రత్యేక నిధి

ప్రభుత్వంవారి బిల్లునుగూర్చి ఆగస్టు 11, 12 లలో చర్చలు

['ఆంధ్రపత్రిక' విలేఖరి]

న్యూఢిల్లీ, ఆగస్టు 1: ఆగస్టు 11, 12 తేదీలలో ఇచ్చట జరుగనున్న కార్మిక సమావేశంలో పారిశ్రామిక శ్రేయోనిధి బిల్లునుగూర్చి సమాలోచనలు జరగగలవని తెలుస్తున్నది ఈ బిల్లును త్వరలో చట్టరూపంలో అమలుజరపాలని ప్రభుత్వం ఆశిస్తున్నది

ఈ బ